# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 20, అక్టోబర్ 2024 16 పేజీలు




## దక్షిణ కొరియా పర్యటనకు మంత్రి పొంగులేటి

ఖమ్మం అక్టోబర్ 19,ప్రభాతవార్త:
తెలంగాణ రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దక్షిణ కొరియా పర్యటనకు వెళ్లుతున్నారు. శనివారం రాత్రి ఆయన దక్షిణ కొరియాలోని సియోల్ పర్యటనకు బయలుదేరుతున్నారు. మూసీనది పునరుజ్జీవం కోసం దక్షిణ కొరియాలోని

2వ పేజీలో...



## నోటికాడి కూడు..
# లాగేస్తున్నారు

పేదల బియ్యాన్ని విదేశాలకు తరలిస్తున్నారు

పేదల ఆకలి తీర్చాల్సిన పిడిఎస్ బియ్యం అశ్వారావుపేట గుండా సముద్రాలు దాటిపోతున్నాయి. ప్రతీరోజు తెలంగాణా-మహారాష్ట్రల్లోని అనేక ప్రాంతాల నుంచి గరిష్ఠంగా రూ.కోటికి పైగా విలువైన చీకటి రవాణా జరుగుతున్నట్లు పక్కా ఆధారాలున్నాయి. ఆంధ్రా సరిహద్దుల్లోని టిఎస్ ఆర్‌టిఏ చెక్‌పోస్ట్ ఈ గుట్టు రట్టు చేస్తున్నది. పైన పేర్కొన్న రెండు రాష్ట్రాల్లోని నాందేడ్, భైంసా, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ తదితర ప్రధాన పట్టణాల పేర్లమీద టన్నులకొద్దీ భారీ ట్రక్కులు కాకినాడ ఏంఖరేజ్ పోర్ట్‌కి తరలిపోతున్నాయనేది నగ్నసత్యం. ఇవి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మ్యాచింగ్ గ్రాంట్‌తో నిరుపేదలకు రేషన్‌దుకాణాల ద్వారా అందించాల్సిన పిడిఎస్ బియ్యమనేది ఈ రవాణా తీరుతెన్నులు గమనిస్తే స్పష్టమవుతుంది. నెలకు గరిష్ఠంగా రూ.30నుంచి రూ.50కోట్ల విలువైన సరుకు విదేశాలకు చేరిపోతున్నదనేది కాదనలేనిది.

అశ్వారావుపేట-ప్రభాతవార్త



పిడిఎస్ బియ్యం అక్రమాలపై తనిఖీ చేస్తున్న మంత్రి నాదెండ్ల

2వ పేజీలో...

- "పేట" గుండా నిత్యం రూ.కోట్ల చీకటి రవాణా
- బోర్డర్ చెక్‌పోస్ట్‌పై దొంగల జబ్బర్‌దస్తీ
- పేట్రేగిపోతున్న తెలంగాణా-మహారాష్ట్ర స్మగ్లర్లు
- సివిల్‌సప్లయిస్ ప్రత్యక్ష సహకారం
- రవాణాశాఖ పట్టించినా బేఖాతర్
- పెద్దలజోలి మీకెందుకంటూ మందలింపులు
- అడుగడుగునా మామూళ్ళ దందా
- నెలనెలా రూ.కోట్లల్లో అమ్యామ్యాలు
- ఓ ప్రజాప్రతినిధి కౌంటింగ్ మిషనే కొన్నారట
- ఆంధ్రా సర్కార్‌కి సవాల్ విసురుతున్న పందికొక్కులు



## గీత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎంపి ఆర్. రఘు రామిరెడ్డి

16 లో..



## నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, ఒక దళ సభ్యుడి లొంగుబాటు

ఎస్పీ రోహిత్‌రాజు

8 లో..

## ఐఈడీ పేలి ఇద్దరు జవాన్‌లు మృతి
### మరో ఇద్దరికి గాయాలు

చర్ల, ప్రభాతవార్త :
ఛత్తీస్‌ఘడ్‌లోని నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలోని కూంబింగ్‌కు వెళ్ళి తిరిగి వస్తున్న భద్రత బలగాలను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు



2 లో..




2వ పేజీలో...

## స్థానిక విజయం..
# మనదే కావాలి

- 100 రోజులు కాదు.. 300 రోజులైనా ఒక్క హామీ నెరవేరలేదు
- సగం మాఫీ చేసి రుణమాఫీ చేశామంటే ఎలా?
- బీఆర్ఎస్ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్

కొత్తగూడెం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:
రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు




# నోటికాడి కూడు లాగేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి..)

### సరిహద్దు చెక్‌పోస్టే ప్రత్యక్ష సాక్ష్యం

తెలంగాణా-మహారాష్ట్రల నుంచి తరలిపోతున్న ఈ రూ.కోట్ల విలువైన సంపద కాకినాడ హార్బర్‌కి చేరాలంటే మధ్యలో అశ్వారావుపేట ఆర్‌టిఏ చెక్‌పోస్ట్ ఒకటి ఉంది. ట్రక్కుల్లోని సరుకు దొంగదా కాదా అని అజమాయిషీ చేసే అధికారం వీరికి లేకున్నా, అసలు అందులోని సరుకేమిటో మాత్రం తెలిసిపోతుంది. అందువల్ల రోజూ ఎన్ని లారీల పిడిఎస్ బియ్యం చీకటి బజారుకు తరలిపోతున్నవో ఆ అడ్డా కార్యకలాపాలను పరిశీలించగా ప్రభాతవార్తకు ఆధారాలు చిక్కాయి. అవేమిటో ఒక్కసారి సూక్ష్మంగా చర్చిద్దాం. ఆంధ్రావైపుకి వెళ్ళే ప్రతీ లారీ స్థానిక చెక్‌పోస్ట్‌లో చెక్ అవుతుంది. ఇదే సందర్భంలో ఈ చీకటి వ్యాపారపు గుట్టు నిత్యం రట్టవుతున్నది. కొన్ని సార్లు ఇక్కడి సిబ్బంది ఆ దొంగ రవాణాని ప్రశ్నించాలని చూసి భంగ పడ్డారు. అనేకమార్లు బియ్యం లోడ్లతో ఉన్న బళ్ళను నిలిపివేసి, ఉమ్మడి ఖమ్మం జిల్లాల సివిల్ సప్లయిస్ ఉన్నతాధికారులకు అత్యవసర సమాచారమందించడం జరిగింది. కానీ వారు తమకేమీపట్టనట్లు కళ్ళుమూసుకుని ప్రత్యక్షంగా ఈ స్మగ్లింగ్ దందాకు కాపలాదార్లుగా వ్యవహరించినట్లు తెలుస్తున్నది. ఇంత పెద్ద చీకటి వ్యాపారపు వివరాలు తెలియగానే ప్రజాపంపిణీ వ్యవస్థ ఎంత చురుకుగా పనిచేయాలి ? అదేమీ లేకపోగా..ఏదో మొక్కుబడిగా చెక్‌పోస్ట్‌కి "డిటిని ఎటాచ్ చేస్తాం" అని చేతులు దులుపుకున్నారు. టిడి లేరు పాడు లేదు. ఏదో ఆ సమయానికి తప్పించుకోవడానికి సివిల్‌సప్లయిస్ నాటకాలాడిందన్నమాట. ఈ సందర్భంగా ఇంకో మాట వింటే ఆశ్చర్యం కలుగుతుంది. ఓ అధికారి అయితే చెక్‌పోస్ట్ వాళ్ళకి వార్నింగ్ కూడా ఇచ్చారట. " మీకెందుకయ్యా.,లారీల ఓవర్‌లోడ్ చూడ్డంవరకే మీ డ్యూటీ.,అందులో సరుకేమిటో అదెక్కడికి రవాణా అవుతున్నదో మీకవసరమా ? ఇందులో ఎంత మంది పెద్దలున్నారో మీకేమైనా తెలుస్తున్నదా.,దెబ్బయిపోతారు జాగ్రత్త..గాడిదపని గాడిదే చెయ్యాలి" అంటూ హూంకరించినట్లు తెలుస్తున్నది. బియ్యం లారీలు పట్టుకుని సమాచారం అందించినా సివిల్‌సప్లయిస్ వారు రెస్పాండ్ కావట్లేదని ఓ చెక్‌పోస్ట్ ఉద్యోగి ప్రభాతవార్త వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. అంటే దీన్నిబట్టి ఈ దొంగ రవాణాకి స్టార్టింగ్‌పాయింట్ మొదలు సముద్ర తీరం దాకా ఎంతమంది సహాయసహకారాలున్నాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు కదా. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కొందరు సివిల్ సప్లయిస్ అధికారులమీదైతే నేరుగా ఆరోపణలున్నాయి. దగ్గరుండి మరీ రూట్ క్లియరెన్స్ ఇప్పిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది.

### కౌటింగ్ మిషన్లే కొన్నారట

పిడిఎస్ చీకటిరవాణా మార్గాన్ని ఈఏడాది జూన్ లో అధికారాన్ని గెలుచుకున్న ఓ ప్రజాప్రతినిధి (ఏరాష్ట్రమో మేము చెప్పట్లేదు) స్వాధీనపరచుకున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ప్రధమశ్రేణి నాయకుడొకరి నేతృత్వంలో ఆ ప్రజాప్రతినిధి ప్రతీ లారీ తన కనుసన్నల్లో ప్రయాణించాలని హుకుం జారీ చేశారట. ఈమేరకు కలెక్షన్లు ముమ్మరంగా సాగుతుండగా, ఈడబ్బుని లెక్కించడానికి ఏకంగా కౌంటింగ్ మిషన్లే కొన్నారంటూ ఆ ప్రాంతంలో సెటైర్లు పడుతున్నాయి. నిజానికి చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక సివిల్‌సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ స్మగ్లింగ్‌మీద దృష్టి పెట్టారు. తెలంగాణా ప్రాంతం నుంచి కాకినాడ పోర్ట్‌కి చేరుతున్న అక్రమ బియ్యాన్ని ఆయన తరచూ తనిఖీ చేస్తున్నారు. పోయిన జూన్‌లోనే 50వేల టన్నులు, ఆగష్టులో 12184 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్‌ని నిహాపెట్టి పోర్ట్‌లోనే పట్టుకున్నారు. అయినా ఈ చీకటి వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయల్లా వర్ధిల్లుతూ ఎపి సర్కార్ చిత్తశుద్ధికి సవాల్ విసురుతున్నది. ఈ రూ.కోటానుకోట్ల దొంగ వ్యాపారానికి సంబంధించి ఎప్పటికప్పుడు మరిన్ని ఆసక్తికర విషయాలను అందించడం జరుగుతుంది.

# స్థానిక విజయం మనదే కావాలి

(మొదటి పేజీ తరువాయి..)

కృషి చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరరావు, హరిప్రియ, మనమా వెంకటేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని అన్నారు. ఏ కార్యకర్తలు అన్యాయం జరిగినా పార్టీ అండగా ఉంటుందని, ఎలాంటి కేసులనైనా ఎదుర్కొనేందుకు అందరూ కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని అన్నారు. రానున్న రోజుల్లో భద్రాచలం ఉప ఎన్నిక తథ్యం అని, ఆ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్‌కు బహుమతి ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి 310 రోజులు అయినా రుణమాఫీ లేదని, రైతు భరోసా లేదని, కౌలు రైతులకు గిట్టుబాటు ధర లేదని అన్నారు. వంద రోజుల్లో అన్నా కానీ 300 రోజుల్లో కూడా కనపడటం లేదని, మన జిల్లాలో ఉన్న వ్యవసాయ, రెవెన్యూ మంత్రుల నుంచి సమాధానం లేదని అన్నారు. ఎన్నికల్లో ప్రతీ దేవుడిపై ప్రమాణం చేసి మాట తప్పింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. సగం సగం రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై చావు చప్పట్లు కొట్టాలని, రుణమాఫీపై రోజుకొక మాట చెప్తున్న వ్యవసాయ శాఖా మంత్రిని రైతులు నిలదీయాలని అన్నారు. తులం బంగారం లేదు, పెన్షన్ పెంపు లేదు, దళితబంధు, గ్యాస్ సబ్సిడీ లేదంటూ విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడాల్సిన భాష ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తేకపోతే నీకు టీపీసీసీ కూడా లేదని, సీఎం పదవి లేదని, అన్ని అనుమతులు తెచ్చి అంతా సిద్ధం చేస్తే ఖమ్మం వచ్చి సీతారామా ప్రాజెక్టు నీళ్లు చల్లుకొని అన్ని మేమే చేశామని చెప్తున్నావా అంటూ నిలదీశారు. సీతారామా ప్రాజెక్టుతో ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వలేదంటూ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పెద్ద మోసం అని విష ప్రమారం చేస్తూ మురికి ముసి కోసం లక్షా యాభై వేల కోట్లు ఎలా ఖర్చు చేస్తారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నేను ఈ జిల్లా బిడ్డనని, ఇక్కడే పుట్టానని, ఇక్కడే చదివానని, ఇక్కడి సమస్యలు నాకు తెలుసని, కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా ఏ కేసులు పెట్టినా అక్కడ నేను ఉంటాయని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ సర్వసభ్య సమావేశంలో కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, దామోదర్ యాదవ్, రుక్మాంగదర్ బండారి, వేముల ప్రసాద్, అంబుల వేణు, సుజాత, బత్తుల వీరయ్య, అన్వర్‌పాషా, కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ భూక్యా సోనా, కాంపెల్లి కనకేష్, మంతపురి రాజుగౌడ్, కొత్వాల సత్యం, నవభారత్ వీరన్న, ఆనంద్, నారకట్ల శేఖర్, జక్కుల సుందర్ పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్‌లోకి బజాజ్ వారి సిఎన్జి బైకులు

## మహేంద్ర తార్ రాక్స్ వాహనాలు విడుదల



**ఖమ్మం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** ఒకే రోజు ఖమ్మం మార్కెట్‌లోకి బజాజ్ వారి సిఎన్జి బైకులు, మహేంద్ర తార్ రాక్స్ వాహనాలు విడుదల టూవీలర్ రంగంలో బజాజ్ వారు ప్రపంచంలోనే మొదటిసారిగా సిఎన్జి ద్వారా నడిచే ఫ్రీడమ్ బజాజ్ బైక్ తమ అధికృత డీలర్ వెంకటరమణ ఆటోమొబైల్స్ ద్వారా మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ పెట్రోల్ డిజిల్ వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతున్నదని గవర్నమెంట్ సబ్సిడి ఇవ్వడం వల్ల ఎలక్ట్రికల్ సిఎన్జి గ్యాస్ వాహనాలు ప్రజలు ఎక్కువగా వాడుతున్నారని పోర్ వీలర్ రంగంలోనే కాకుండా టూవీలర్ రంగంలో కూడా బజాజ్ వారు సిఎన్జిని తీసుకురావడం ఎంతో సంతోషదాయకమన్నారు. అలాగే మీ వాహనాలకు ఎప్పటికప్పుడు ఇన్సూరెన్స్ ఎలా కడుతున్నారో మన ఖమ్మం ప్రజలందరూ మున్సిపల్ టాక్స్‌లు కూడా సకాలంలో కట్టి ఖమ్మం అభివృద్ధికి మీ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా వివిసి గ్రూపు సంస్థల అధిపతి వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వివిసి గ్రూప్ ఒకేసారి మూడు రకాల వాహనాలు విడుదల చేయటం ఇందే మొదటి సారి అన్నారు. మొదటిగా ప్రపంచంలోనే మొదటిసారిగా బజాజ్ వారు టు వీలర్ రంగంలో సిఎన్జి వెహికల్ తీసు కురావటం ఎంతో ఆనందదాయకం అన్నారు. ఈ సిఎన్జి వెహికల్ పెట్రోల్ సిఎన్జిలో పనిచేస్తుందన్నారు. రెండు కేజిల సిఎన్జి పెట్రోల్‌తో సుమారు 300 కిలోమీటర్లు మైలేజ్ వస్తుందన్నారు. కెటిఎమ్ బైక్ ప్రియులకు సరికొత్తగా డ్యూక్ 200 సిసి టూ టౌన్ బాలకృష్ణ చేతుల మీదుగా విడుదల చేయడమైనది. ఈ కార్యక్రమంలో వివిసి సంస్థల చైర్మన్ సంస్థల ద్రౌపతి, సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఐఈడీ పేలి ఇద్దరు జవాన్‌లు మృతి మరో ఇద్దరికి గాయాలు

(మొదటి పేజీ తరువాయి..)

అమర్చిన ఐఈడీ బాంబు పేలి ఇద్దరు జవాన్‌లు మృతిచెందగా మరో ఇద్దరు జవాన్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. మృతులు ఐటీబీపీ 53 బెటాలియన్‌కు చెందిన సిబ్బందిగా మహారాష్ట్ర నివాసి అమర్ పన్వార్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజేష్‌గా గుర్తించారు. గాయపడిన ఇద్దరు జవాన్‌లతో పాటు వీరమరణం పొందిన జవాన్ మృతదేహాన్ని హెలికాప్టర్‌లో జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నట్లు నారాయణపూర్ జిల్లా ఎస్పీ ప్రభాత్‌కుమార్ తెలిపారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మావోల ఘాతుకం

## -మావోయిస్టు నెపంతో గ్రామస్తుడు హత్య

**చర్ల, ప్రభాతవార్త :**



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులకు ఘాతుకానికి పాల్పడ్డారు. ఇన్‌ఫార్మర్ నెపంతో మరుద్బాక గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ తిరుపతి భండారీగ గ్రామస్తులు గుర్తించారు. ఉసూరు పోలీసు స్టేషన్ పరిధిలోని ఉసూరు గ్రామ సొసైటీలో బియ్యం పంపిణీ దుకాణం వద్ద మావోయిస్టులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని విచారణ ప్రారంభించినట్లు పోలీసులు తెలియజేశారు.

# దక్షిణ కొరియా పర్యటనకు మంత్రి పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి..)

సియోల్ నగరంలో ఐదురోజుల పాటు స్టడీ టూర్ కోసం శనివారం బయలుదేరుతున్న ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నెల 24వ తేది రాత్రికి మంత్రి పొంగులేటి తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు.

# రిస్క్యూటీమ్స్ అవతారమెత్తిన ఫోటోగ్రాఫర్‌లు

## గోదావరిలో మునగబోయే వారిని కాపాడుతున్న ఘనులు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని గోదావరి కరకట్ట వద్ద గోదావరి స్నానానికి వచ్చే భక్తులను గోదావరి వద్ద ఆకర్షణీయంగా ఫోటోలు తీసి వారికి ఇచ్చి మన్ననలు పొందే ఫోటోగ్రాఫర్‌లు రిస్క్యూటీంల అవతారమెత్తారు. వివరాలలోకి వెళితే ... బంధుమిత్రులతో గోదావరి వద్దకు స్నానానికి వచ్చిన సుమారు 20 మంది నలుగురు గోదావరి లోతును అంచనా వేయకుండా ఉత్సాహంలో ముందుకు వెళ్ళే క్రమంలో మునగబోయారు. ఇక్కడే ఉన్న ఫోటో గ్రాఫర్‌లు కరుకు ప్రసాద్, లక్ష్మణ్‌లు గమనించి వెంటనే బోట్‌పై వెళ్ళి నలుగురి ప్రాణాలను రక్షించారు. వారిని ఒడ్డుకు చేర్చడంతో కుటుంబసభ్యులందరూ ఫోటోగ్రాఫర్‌లను హత్తుకుని మీ మేలును మర్చిపోలేమంటూ, భద్రాద్రి రామయ్య మీ రూపంలో వచ్చి రక్షించారంటూ కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా శనివారం ఉదయం మరొక ఇద్దరు పిల్లలకు గోదావరిలో మునుగుతుండగా వెంటనే స్పందించి కాపాడారు. దీంతో పట్టణ ప్రముఖులకు, స్థానికులకు తెలియడంతో ఫోటోగ్రాఫర్‌లను అభినందనలతో ముంచెత్తుతున్నారు.

ఇదిలా ఉండగా ఫోటోగ్రాఫర్ ప్రసాద్‌కు ఒక పడవ ఉండడంతో తాను గతంలో కూడా ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన వారిని సుమారుగా 200ల మందిని రక్షించానని, మృతిచెందిన వారిని సైతం తన పడవ సహాయంతోనే ఒడ్డుకు తీసుకుని పోలీసులకు అప్పగించానని ప్రభాతవార్తకు తెలియజేశాడు.

# నగరంలో ట్రాఫిక్ పోలీసులు కొరడా

## - రిజిస్ట్రేషన్‌లేకుండా తిరుగుతున్న వాటిపై నిఘా- పట్టుబడ్డ 55 ద్విచక్ర వాహనాలు
## - నంబర్ ప్లేట్ లేని వాహనదారులు జాగ్రత్త - ఏసీపీ బాణాల శ్రీనివాసులు

క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 19, ప్రభాతవార్త

వాహనాలకు రిజిస్ట్రేషన్, నెంబర్ ప్లేట్ ఖచ్చితంగా వుండాలని, లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. శనివారం ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో నగరంలో నెంబర్‌ప్లేట్, రిజిస్ట్రేషన్ లేకుండా తిరుగుతూ పట్టుబడిన 55 ద్విచక్ర వాహనదారులతో ఏసీపీ మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందితులు పోలీసుల నుండి సీసీ కెమెరాల నుండి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాల నెంబర్ ప్లేట్లను తొలగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా చోరీ చేసిన వాహనాలతోనే ఎక్కువ నేరాలు చేస్తున్నారని పేర్కొన్నారు. దొంగిలించిన వాహనాలు నకిలీ పత్రాలు సృష్టించి తక్కువ ధరలకు విక్రయిస్తారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరైనా వ్యక్తులు వాహనాలు కొనుగోలు, అమ్మకాలు





చేసినట్లయితే ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ మార్పు చేసుకోవాలని లేదంటే ఏదైనా నేరాలలో మీ వాహనాలు వున్నట్లు గుర్తిస్తే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి జరిమానాలు తప్పించుకునేందుకు నెంబర్ ప్లేట్‌ను వంచినా, ముసుగు వేసినా, పూర్తిగా లేకుండా చేసిన వారిని గుర్తించి వారి వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు అవుతాయని అన్నారు. ప్రస్తుతం నంబర్ లేకుండా పట్టుబడిన వాహన పత్రాలు, చాయిస్ నెంబర్లు తనిఖీ చేస్తూ చోరికి గురైన వాహనాలు ఏమైనా వున్నాయో లేదో ట్రాఫిక్ పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్‌పై మరింత దృష్టి పెట్టామని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినా ఎంవీ యాక్ట్ కింద కేసులను నమోదు చేస్తామని, ఈ సెక్షన్ల కింద నేరం రుజువైతే జైలు శిక్ష లేదా జరిమానా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మోహన్‌బాబు, ఆర్ఐ సాంబశివరావు, ఎస్ఐ రవి, సాగర్, రాము పాల్గొన్నారు.

# పెండింగ్ డీఏలు, పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

కొణిజర్ల,అక్టోబర్ 19,, ప్రభాతవార్త :

ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ళలో గల మైనార్టీ జ్యోతిబాయ్‌పూలే పాఠశాలను సందర్శించి అర్హత గల ఉపాధ్యాయులందరూ ఓటును నమోదు చేసుకోవాలని టీఎస్యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీజేఏసీ రాష్ట్ర కో చైర్మన్ చావ రవి సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ… గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో హెడ్ ద్వారా జీతాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని కేర్ టేకర్ డిప్యూటీ వార్డులను నియమించాలని టైమింగ్స్‌లో మార్పులు చేయాలని తెలిపారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే ప్రకటించాలని పీఆర్సీ



నివేదికను వెంటనే విడుదల చేయాలని బదిలీలలో సాంకేతిక పరంగా ఇబ్బంది పడినటువంటి ఉపాధ్యాయుల ఆఫీల్సును పురస్కరించాలని తెలిపారు. గత ఐదున్నర సంవత్సరాల కాలం నిరాశ్రిక నిర్భద్దతగా విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై సమాజంలో ఉన్నటువంటి సమస్యలపై శాసన మండలిలో ప్రశ్నించిన గొంతుకను వరంగల్ ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థిగా అలుగుబెల్లి, నర్సిరెడ్డిని టీఎస్‌యుటీఎఫ్ బలపరుస్తుందని, ఉపాధ్యాయులందరూ ఓటును అప్లై చేసుకొని మార్చిలో జరుగు ఎలక్షన్స్‌లో నిజాయితీ గల అభ్యర్థి అలిగిబిల్లి నర్సిరెడ్డికి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్య ఓటేసి గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యుటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్, మైనార్టీ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్, జ్యోతిబాపూలే వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లివింగ్ సన్టన్, కొణిజర్ల మండల టీఎస్‌యుటీఎఫ్ ప్రధాన కార్యదర్శి మాదాల ప్రసాద్, అధ్యక్షులు చిలుకూరు వీరస్వామి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలు పేర్కొన్నారు.

## విజయవాడలో జరిగిన రోడ్డుప్రమాదంలో మండల మహిళ మృతి

అశ్వాపురం,అక్టోబర్19,ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో అశ్వాపురంకు చెందిన మైపా సుజాత(28) మృతి చెందింది. కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మృతు రాలు విజయవాడకు చెందిన పరుశురామ్ అనేవ్యక్తిని ప్రేమవివాహం చేసుకొని అక్కడే జీవిస్తున్నారు.



శుక్రవారం రాత్రి ఆమె అనారోగ్యానికి గురి కావడంతో భర్త హాస్పిటల్‌లో చూపించుకొని,భార్యాభర్తలు ఇరువురు బైక్‌పై ఇంటికి వెళ్తుండగా వెనుకనుండి గ్రానైట్ లారీ ఢీకొనడంతో ఇద్దరు చెరోవైపు పడిపోగా,సుజాతపైనుండి లారీ చక్రాలు వెళ్ళడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందగా,పరుశురామ్‌కు బలమైన గాయాలయినట్లు తెలిపారు.మృతురాలి పార్థివదేహాన్ని అశ్వాపురం తరలించి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు,వారికి ఇంకా సంతానం కలుగలేదని తెలిపారు.

## అంగన్‌వాడీ కార్యకర్త మృతి

పినపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త

విధి నిర్వహణలో అంగన్‌వాడీ కార్యకర్త గుండెపోటుతో మృతి చెందిన ఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త గడ్డం సత్యవతి రోజువారీ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే 108లో మణుగూరులో తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు సత్యవతి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న సిడిపిఒ జయలక్ష్మి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి నివాళ్లర్పించారు. ఐసిడిఎస్ తరుపున దహన సంస్కారాల నిమిత్తం రూ. 20వేల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక, కరకగూడెం మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయిని పట్టుకున్న పోలీసులు

పాల్వంచ క్రైం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణ పోలీసులు శనివారం రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో బస్టాండ్ వద్ద అనుమానంగా ఉన్న వ్యక్తిని ఆపి తనిఖీ చేశారు. అతని వద్ద ప్లాస్టిక్ కవర్‌ను పరిశీలించగా ఒక కేజీ గంజాయి ప్యాకెట్ కనిపించింది. అతన్ని వివరాలు అడుగగా ఆను పెయింటర్ అని, కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన వాడని, బంకర్ ధనుష్‌కుమార్ తన పేరని అన్నాడు. అయితే సీలేరు నుంచి ఒక కేజీ గంజాయిని తీసుకొని గుడివాడకు వెళ్లే క్రమంలో పాల్వంచలో దిగి విజయవాడ బస్సు కోసం వేచి ఉండగా పోలీసులు పట్టుకున్నట్లు తెలిసింది.

# నేరాలు-దారుణాలు

## 150క్వింటాళ్ల రేషన్‌బియ్యం పట్టివేత

కూసుమంచి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలం మల్లేపల్లి సమీపంలో సుమారు 150 క్వింటాళ్ల రేషన్ బియ్యం శనివారం తెల్లవారుజామున స్వాధీనం చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మల్లేపల్లి సమీపంలో లారీలో లోడ్ చేస్తున్న బియ్యం, ఒక బొలెరో వాహనంలో లోడ్ చేస్తున్న వాహనాన్ని పక్కా సమాచారంతో కూసుమంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బియ్యానికి సంబంధించి ఎవరెవరు సూత్రధారులు అనే విషయాన్ని తెలుసుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ప్రస్తుతం లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## వ్యాధుల పట్ల అవగాహనతోనే ఆరోగ్యం పదిలం




కొణిజర్ల, ,అక్టోబర్ 19, ప్రభాతవార్త :

ప్రజలందరూ వ్యాధుల పటన్ల కనీస అవగాహనతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించి కాపాడుకోవచ్చని స్థానిక పెద్దగోపతి ఆరోగ్య కేంద్రం వైద్యులు రాధాకృష్ణ శనివారం సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతిలో 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న 10 నుండి 15సంవత్సరాల వయస్సు దాటినటువంటి విద్యార్థిని విద్యార్థులకు డిఫ్తీరియా రాకుండా, సెప్టిక్ కాకుండా తదితర రుగ్మతులను నివారించడానికి టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యులు రాధాకృష్ణ మాట్లాడుతూ…. మానవ సమాజానికి వ్యాదుల పట్ల కనీస అవగాహన లేకపోవడం వల్లనే అనేక రోగాల బారిన పడడమే కాకుండా మరికొన్ని రోగాల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్న పరిస్థితి నిత్యం చూస్తూనే ఉన్నాం. ఇట్టి వ్యాదుల పటన్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండి వ్యాధులు రాకుండా కాపాడుకొని ఆరోగ్యాన్ని సాధించి పదిలం చేసుకోవచ్చని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపుదిద్దుకొని సంపూర్ణ ఆరోగ్య భారత్‌ను సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్కు, వ్యాయామ, విద్య ఉపాధ్యాయుడు షేక్ రంజాన్, ఉపాధ్యాయులు కటారి శ్రీనివాసరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్దగోపతి సిబ్బంది నాగేశ్వరరావు, సంజీవరావు, జమున, భూమిలి, సుశీల, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వైరా, అక్టోబర్19,ప్రభాతవార్త:



వైరా ఎమ్మెల్యే క్యాంపు కారాలయంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు రక్షణ కవచం కిట్లను ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, ఎంపి రామసాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల కులస్తులకు సబ్సిడీపై సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. గీత కార్మికులు ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీపై రుణాలు యంత్ర పరికరాలు అందజేస్తుందని అన్నారు. గీత కార్మికులు సంక్షేమ పథకాలు వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జనార్ధన్‌రెడ్డి, బిసి వెల్ఫేర్ జిల్లా అధికారిని జ్యోతి, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎక్సైజ్ మమత పలుశాఖ అధికారులు గీత కార్మికులు కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కీలకం

-మండల విద్యాశాఖాధికారి పీ.వీ.రమణ

చర్ల, ప్రభాతవార్త :



విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకమైన పాత్ర అని మండల విద్యాశాఖాధికారి పీ.వీ.రమణ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని జడ్పీఎస్ఎస్ తేగడ ఎంపీపీఎస్ కలివేరు పాఠశాలలో జరిగిన పీటీఎం సమావేశాలలో ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలను చేశారు. అమ్మ ఆదర్శ కమిటీల ఆద్వర్యంలో ప్రభుత్వం పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించిందని, విద్యార్థుల ప్రగతికి ప్రతీ ఒక్కరూ తోడ్పడాలని అన్నారు. పరీక్షల సమయం కాబట్టి విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని కోరారు. ప్రతీ రోజు విద్యార్థుల పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించాలన్నారు. ఆరోగ్యకమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. పిల్లలు చదువు కొనేందుకు అవసరమైన వాతావరణంను ఇంటి వద్ద కల్పించాలన్నారు. 10వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఇప్పటి నుంచే ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

-పాఠశాలను సందర్శించిన ఎంఈవో

మండల పరిధిలోని ఎంపీపీఎస్, గొపెనగూడెం, ఎంపీపీఎస్ సత్యనారాయణపురం పాఠశాలలను ఎంఈవో పీ.వీ రమణ సందర్శించారు. ఎఫ్ఎల్ఎన్ అమలు తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులందరూ సమయ పాలన పాటించాలన్నారు. అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల ఉన్నతికి దోహద పడాలన్నారు. ఎండీఎం అమలు తీరును పరిశీలించి తగు సూచనలు చేశారు.

## పవర్ లిఫ్టర్ వంశీని అభినందించిన కలెక్టర్

భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:



భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన మోడెం వంశి అనే ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడిని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గారు మోడీ వంశీని భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డిని, భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ సభ్యులైన వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్‌ని, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మోడెం వంశి అనే నిరుపేద గిరిజన క్రీడాకారుడు మారుమూల గిరిజన ప్రాతం నుంచి, వెళ్లి ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించి, ఇండియాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. జామాయిల్ నర్సరీలో దినసరి కూలీగా వెళ్తున్న నిరుపేద గిరిజన బాలుడు మోడెం వంశీలోని ప్రతిభను గుర్తించి నేడు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడుగా తీర్చిదిద్దడంతోపాటు రెండు అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు గాను, రాను పోను అయ్యే రవాణా ఖర్చులకు, సమకూర్చిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లాలోని మిగతా క్రీడా సంబంధిత అసోసియేషన్లు, క్రీడా సంఘాలు యువకులలో క్రీడా ప్రతిభను గుర్తించి శిక్షణ ఇప్పించి ముందుకు సాగే విధంగా ఉండాలని సూచించారు.

# క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ అభినందనీయం

-విజేతలకు డా.వెంకట్రావు

చేతులమీదుగా బహుమతులు ప్రధానం

-క్రికెట్ నిర్వహకులను అభినందించిన

ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు దుమ్ముగూడెం మండలంలో నిర్వహించడం అభినందనీయమని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. గత నెల రోజులుగా నిర్వహిస్తున్న భద్రాచలం డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు శనివారం దుమ్ముగూడెం మండలం ములకపాడు క్రీడా మైదానంలో ముగిసాయి. శనివారం ఫైనల్ మ్యాచ్‌లో దుమ్ముగూడెం రఘులెవెన్ జట్టు, చర్ల బ్లూస్టార్ లెవెన్ జట్లు తలపడగా దుమ్ముగూడెం రఘు లెవెన్ జట్టు విజయం సాధించింది. దీంతో ప్రథమ బహుమతి రూ.50వేలు నగదు, షీల్డ్‌లను ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా ప్రథమ విజేత జట్టుకు అందించారు. రన్నర్ అప్‌గా నిలిచిన చర్ల బ్లూస్టార్ లెవెన్ జట్టుకు రూ.30వేల నగదుతో పాటు షీల్డ్‌ను ఎమ్మెల్యే చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ... ఏజెన్సీలోని క్రీడల అభివృద్ధి కోసం తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, ఏజెన్సీ యువత క్రీడల్లో రాణించాలని, గత కొన్ని రోజులుగా క్రీడా స్ఫూర్తిని చాటుతూ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులను ఆయన అభినందించారు. అలాగే నిర్వహక కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, పిలకా వెంకటరమణారెడ్డి, గడ్డం బాలాజీ, మట్టం శివాజీ, కొమ్ము రంజిత్‌కుమార్, టోర్నమెంట్ నిర్వహకులు తెల్లం హరికృష్ణ, రఘు, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# పెసా గ్రామసభల ద్వారా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక జరగాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



గిరిజన ప్రాంతంలో నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పెసా గ్రామసభల తీర్మాణం ద్వారా జరపాల్సి ఉండగా ఇందుకు విరుద్ధంగా గిరిజనేతర వ్యక్తుల ద్వారా ఇందిరమ్మ గృహాల ఎంపిక కమిటీలను ఏర్పాటు చేయడం చేశారని, దీనిని ఖండిస్తున్నామని భద్రాచలం ఆదివాసీ సమితి (బీఏఎస్) కమిటీ సీనియర్ నాయకులు పూనెం కృష్ణదొర, పూనెం వీరభద్రంలు శనివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. హై కోర్టు ఆదేశాలనుసారం లబ్ధిదారుల ఎంపిక అనేది గ్రామసభల ద్వారా, ఏజెన్సీ చట్టాలకు లోడి ఉండాలని తీర్పు ఇచ్చిన తరుణంలో గృహలక్ష్మి పథకంను రద్దు పరుస్తూ, నూతన ఇండ్ల పథకం అయిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేయుటకు లబ్ధిదారుల ఎంపికకు నూతన గైడ్లెన్స్ రూపొందిస్తున్నామని హైకోర్టు తెలపిఆరని, ఇట్టి విషయంలో నూతన గైడెన్స్ ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల చట్ట ప్రకారం చర్యలకు అవకాశం కల్పిస్తూ తుది మార్చి 21,2024ను ఇచ్చిందని అన్నారు. ఇంతవరకు ప్రభుత్వ జీవోల సమాచారం నుంచే వెబ్‌సైట్ నందు అందుబాటులోకి తీసుకుని రాలేదని, ఐదవ షెడ్యూల్ ప్రాంత పరిధిలో ఎల్‌టీఆర్ -1/59,1/70న జారీ చేసిన జీవో 33 ద్వారా తేదీ అక్టోబర్ 24లోపు ఇందిరమ్మ ఇండ్ల పథకంకు సంబంధించిన కమిటీలను వేయాలని, దసరా సెలవుల సమయంలో అది కూడా ఒక్క రోజులో వేయాలని ఇచ్చిన జీవో 33 అనేది ఏజెన్సీ ప్రాంత చట్టాలకు విరుద్దమని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కేసు ఫైల్ చేయనున్నట్లు తెలిపారు.

# మానవత్వం స్పందించిన దుమ్ముగూడెం తహసిల్దార్

-భద్రాచలం - చర్ల ప్రధాన

రహదారిపై గుంతలను మట్టితో

పూడ్పించిన తహసిల్దార్

అశోక్‌కుమార్

-తన కళ్లముందే ప్రమాదం

చోటుచేసుకోవడంతో

చలించిన తహసిల్దార్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కన్నాయిగూడెం, గ్రామసమీపంలో ప్రధాన రహదారిపై భారీ గుంతలు ఏర్పడి ప్రయాణికులు అనేక ఇబ్బందుల పాలవుతున్నారు. కొన్ని ప్రమాదాలు సంబవించి ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తున్నారు. ఈ క్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్‌గా పనిచేసిన మామిడి అశోక్‌కుమార్ శుక్రవారం నాడు విధులకు వెళ్తున్న సమయంలో తన కళ్ళముందే కన్నాయిగూడెం గ్రామసమీపంలో దుమ్ముగూడెం మండలం రామచంద్రునిపేట గ్రామానికి చెందిన కళ్లూరి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తూ కన్నాయిగూడెం వద్ద భారీ గోతిలో ద్విచక్రవాహనంతో సహా కింద పడ్డాడు. దీంతో అతని తలకు తీవ్రగాయాలయ్యాయి. సంఘటన చూసిన తహసిల్దార్ అశోక్‌కుమార్ రహదారి పరిస్థితిపై ఎటపాక మండలానికి సంబంధించిన అధికారులకు రహదారి దుస్థితిపై వివరించారు. కనీసం తాత్కాలికంగా రహదారిపై ఉన్న గోతులను పూడ్చాలని విజ్ఞప్తి చేశారు. కానీ ఎటువంటి స్పందన లేకపోవడంతో తానే స్వయంగా ముందుకు వచ్చారు. తన స్వంత ఖర్చులతో శనివారం జేసీబీ సహాయంతో ప్రమాదం జరిగే సంఘటన వద్ద గోతులను పూడ్పించారు. దీంతో తన మానవత్వాన్ని చాటిచెప్పారు. దుమ్ముగూడెం తహసిల్దార్ చూపిన ఈ చొరవను, తెగింపును పలువురు అభినందిస్తున్నారు. ప్రభుత్వాలు స్పందించి రహదారి మరమ్మత్తులు చేపట్టేలోపు అనేక ప్రాణాలు గాలిలో కలిసి పోయే అవకాశాలు ఉన్నాయి. నిత్యం అనేకమంది ప్రయాణికులు భద్రాచలం నుంచి చర్ల వైపు వెళ్తుంటారు. దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు కూడా యాత్రికులు వెళ్ళాలంటే ఈ రహదారిపైనే వెళ్ళాల్సి ఉంది. నిత్యం అనేక వాహనాలు భారీ గుంతల్లో పడి ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూసే కంటే తాము ముందుకు వచ్చి ఒక అడుగు వేస్తే తమ వెనుక పది మంది పది అడుగులు వేస్తారనే భావనతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రమాదాల నివారణకు సహాయ పడతారని ఉద్దేశ్యంతో తాను రహదారిపై గుంటలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టటానని దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్‌కుమార్ ప్రభాతవార్తకు తెలిపారు.



# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు వేయాలి



ములకలపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీల ఎంపిక రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ సభల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలు అధికార పార్టీ నాయకుల జోక్యంతో ఎంపిక జరుగుతుందని ప్రజలకు ఎటువంటి సమాచారం లేకుండా ఎంపిక చేస్తున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకుల ద్వారా ఎంపిక చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఎంటువంటి రాజకీయ పార్టీల జోక్యం లేకుండా ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ తరపున ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గౌరి నాగేశ్వరావు, ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, గోపగాని లక్ష్మి, నరసయ్య, బైరు ప్రసాద్, రైతు సంఘ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి అమానుషం

## - విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వనమా



కొత్తగూడెం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త: శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన సంఘటన అత్యంత దారుణం అని, ప్రజాస్వామ్య వాదులంతా దీనిని ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలచేత ఎన్నుకోవబడిన ఒక ఎమ్మెల్యేపై పట్ట పగలు అతనిఇంటిపై పడి హత్యాయత్నం చేయడం పూర్తిగా ఖండిస్తున్నామని,దీనిని ఖండించి కేసులు పెట్టాలని వనమా డిమాండ్ చేశారు. ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన హరీష్‌రావు, ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలను సహా మిగిలిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేసి గంటల తరబడి, సిటీ మొత్తం తిప్పుతూ చిత్రహింసలకు పాల్పడిన రాష్ట్ర ప్రభుత్వం పరిపాలించే నైతిక హక్కు కోల్పోయారని వనమా వ్యాఖ్యానించారు. మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, దాడిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని, దాడులకు పాల్పడిన గాంధీతో పాటు మిగిలిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, దామోదర్ యాదవ్, కౌన్సిలర్లు రుక్మాంగదర్, ప్రసాద్, వేణు, సుజాత, బత్తుల వీరయ్య, అన్వర్‌పాషా, కొట్టి వెంకటేశ్వర్లు, భూక్యా సోనా, మంతపురి రాజుగౌడ్, కనకేష్ పటేల్, కొత్వాల సత్యం, నవభారత్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# గని మేనేజర్‌ను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

రుద్రంపూర్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:



పీవీకే 5 గని మేనేజర్‌ను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు గడప రాజయ్య ఆధ్వర్యంలో కలిశారు. పీవీకే 5 పిట్ సెక్రటరీగా నేమిళ్ల వెంకటేశ్వర్లును అధికారికంగా ఎన్నుకోవడం జరిగిందని, అదే విధంగా దొంతరబోయిన శ్రీణివాస్‌ను ఏరియా బ్రాంచి కమిటీ సెక్రటరీగా ఎన్నుకున్నట్లు మేనేజర్‌కు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, రాసూరి శంకర్‌లు పాల్గొన్నారు.,

# బడిబయటి విద్యార్థులకు చేయూత

## - దస్తులు, ప్లేట్లు పంపిణీ చేసిన ఎంఈవో ప్రభుదయాళ్



కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త: పాత కొత్తగూడెంలో ప్రభుత్వ ప్రత్యేక పథకంలో భాగంగా నిర్వహించబడుతున్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆయా కారణాలచే బడి మానేసిన విద్యార్థులు, వీధి బాలురు, తగు ఆసరా లేని వారు చదువుతున్నారు. ఇటీవలే జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాఠశాలను సందర్శించి ప్రత్యేక వసతులకై శ్రీకారం చుట్టారు. విద్యార్థులకు అవసరమయ్యే ప్రాతమిక వస్తువులు రాత పుస్తకాలను వెంటనే తెప్పించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు పాఠశాలలకు అన్ని సమకూరుతున్నాయి. కలెక్టర్ సూచన మేర, నేడు ప్రతీ విద్యార్థికి ఒక ప్లేట్, ఒక గ్లాస్, మూడు దుప్పట్లు, ఒక దిండు, రెండు దిండు కవర్లు, ఒక కార్పెట్ చొప్పున అందించారు. కలెక్టర్ ప్రత్యేకంగా ఇస్తున్న ఈ వస్తువులను చక్కగా వాడుకుంటూ చదువుకోవాలని, స్వయంకృషితో ఉన్నత స్థాయిని సాధించాలని, విద్య ప్రాముఖ్యతను వివరించారు. సిబ్బంది యావత్తు విద్యార్థుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థులంతా ముక్తకంఠంతో కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలతో ఎంఈవో సమావేశం



కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త: ఇటీవల ఒక ప్రైవేట్ పాఠశాలలో చోటు చేసుకున్న సంఘటన దృష్ట్యా శనివారం కొత్తగూడెంలోని సకల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో కొత్తగూడెం ఎంఈవో ప్రభుదయాళ్ సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాల నిర్వహణ - విద్యార్థి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. విద్యారంగంలో కీలక స్థానం విద్యార్థిదే అని, సకల విద్యార్థుల పట్ల దృష్టి సారిస్తూ విద్యార్థుల్లో విద్యతో పాటు క్రమశిక్షణ విలువలను పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయ సిబ్బంది అంతా అంకితభావంతో విద్యార్థుల శ్రేయస్సు కోసం కృషి చేసేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని, ఏ విధంగాను విద్యార్థులకు ఇబ్బంది కలగవద్దని అన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థుల్లో విలువలు పెంపొందించేలా సకల చర్యలు తీసుకోవాలని సూచించారు.

# అంగరంగవైభంగా శ్రీ సీతారాముల వైభవోత్సం

కొత్తగూడెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని గుంజేడు రోడ్లు వెలిసిన శ్రీ సీతారాములవారం శనివారం సీతారామ లక్ష్మణ విగ్రహాలతో గ్రామ పెద్దమనిషి కంగల సూర్య ఇంటి వద్దనుండి గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని డప్పు చప్పులతో వాయిద్యాల శివస్తుతులు నృత్యం చేస్తూ, మండల కేంద్రంలోని వాడవాడనా తిరుగుతూ దేవుని అనుగ్రహం పొందుతూ సీతారామ వేలసిన ప్రాంతానికి తరలించారు. అయ్యగార్లచే వేదమంత్రాలతో సీతారాముడు వెలిసిన ప్రాంతం వద్ద విగ్రహాలను పెట్టి వేదమంత్రాలతో పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీసీతారామ సాధన కమిటి సభ్యులు, మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# మహాసభను జయప్రదం చేయాలని విస్తత ప్రచారం



కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త: అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 21వ తేదీ నుంచి మూడు రోజులపాటు కొత్తగూడెంలో జరగనున్నాయి. మహాసభలు జయప్రదానికి జిల్లా వ్యాప్తంగా విస్త్రత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. గోడ రాతలు, పెద్ద పెద్ద హోర్డింగ్‌లు ఏర్పాటు, ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ, ప్రభారతభేరీ నిర్వహణ, గ్రామస్థాయిలో జనరల్ బాడీ సమావేశాల నిర్వహణ తదితర రూపాల్లో విస్త్రత ప్రచారాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కార్యకర్తలు నిర్వహిస్తున్నారన్నారు. ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డి.వీరనర్స, జ్యోతి పాల్గొన్నారు.

# ఎంపీలకు ఆతిద్యం ఇచ్చిన తూము చౌదరి

## - తూము ఇంట భోజనం చేసిన ఎంపీలు



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 19 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ఐడీవోసీలో జరిగిన దిశ కమిటీ సమావేశానికి హాజరైన ఎంపీలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తూము చౌదరి ఆతిద్యమిచ్చారు. సమావేశానికి విచ్చేసిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఆయన మండల కేంద్రంలో స్వాగతం పలికారు. తన ఇంటికి సాదరంగా ఆహ్వానించారు. తూము అభ్యర్ధనను మన్నించిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆయన ఇంటిని వెళ్లారు. ఈ సందర్భంగా తూము చౌదరి ఎంపీ పోరిక



బలరాం నాయక్, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డితో పాటు ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, తెల్లం వెంకట్రావ్, మాలోత్ రాందాస్ నాయక్‌లకు విందు ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లాలో పార్టీ కార్యకలాపాలతో పాటు ఇతర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పెద్దబాబు, పూనెం శ్రీనివాస్, గౌస్ పాషా, కూచిపూడి జగన్‌లు పాల్గొన్నారు.

## ఎంపీలను సన్మానించిన కొత్వాల



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*

దిశ సమావేశానికి పాల్వంచకు విచ్చేసిన ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు మాలోత్ రాందాస్ నాయక్, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావ్‌లను డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సన్మానించారు. మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి ముత్తయ్య, గిడ్ల పరంజ్యోతి, ఎస్‌ఏ జలీల్, శనగా రాంచందర్, ఎర్రంశెట్టి మధుసూధన్‌రావు, ఉండేటి శాంతివర్ధన్‌లు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



*పాల్వంచ క్రైం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*

పట్టణ ఎస్సై ఆదేశాల మేరకు హెచ్‌సీ రాములు తన సిబ్బంది నాగేశ్వరరావు, వేణు, విజయ్‌కుమార్‌లతో రాజాపురం వద్ద శనివారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా టీఎస్ 29 టీబీ 3253 నంబర్ గల ప్యాసింజర్ ఆటోలో అక్రమంగా పీడీఎస్ 11 బస్తాలు, 550 కేజీల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు. అప్పుల శ్రీనివాస్, బానోత్ నరేష్‌లు బియ్యం తరలిస్తున్నారని వారిని పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంచినీటిని ప్రతీరోజు శుభ్రంగా అందించాలి



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*

పట్టణంలోని మున్సిపాలిటీ వార్డులైన 25,35,26 వార్డులకు కిన్నెరసాని నీటిని విడుదల చేస్తున్నప్పుడు తాగడానికి పనికి రావడం లేదని, ఒక రకమైన దుర్గంధం వస్తుందని, రంగు కూడా మారి నీళ్లు వస్తున్నాయని, పత్రీ రోజు మంచినీటిని శుభ్రంగా అందించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. హనుమాన్‌బస్తీ, గాజులరాజం బస్తీ, బూడిదగడ్డ బస్తీల్లో రోజూ ప్రజలు తాగునీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని, శుద్ధ జలాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూరం ఐలయ్య, బాబురావు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## సింగరేణి డైరెక్టర్‌తో ఆస్ట్రేలియా మైనింగ్ కంపెనీల సభ్యుల భేటీ



*కొత్తగూడెం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*

సింగరేణి ప్రధాన కార్యాలయం కొత్తగూడెంలో శనివారం బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందించే విషయంలో ఆస్ట్రేలియా దేశ న్యూ సౌత్ వేల్స్ రాష్ట్ర మైనింగ్ టెక్నాలజీ కంపెనీల సభ్యుల బృందం సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎంలతో సమీక్షించారు. ఈ సందర్భంగా జీఎం సీపీపీ మనోహర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ ఆవిర్భావం, ఏరియాల వారీగా ఉన్న ఉపరితల, భూగర్భ గనుల గురించి, ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత, ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి, రవాణా , టర్నోవర్, సంస్థ వృద్ధిరేటును వివరించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ... బొగ్గు ఉత్పత్తితో పాటు వ్యాపార విస్తరణలో భాగంగా థర్మల్ సోలార్ రంగాల్లో విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోని అవకాశాలను పూర్తిగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియాదేశ సౌత్ న్యూ వేల్స్ రాష్ట్ర మైనింగ్ కంపెనీల బృందం సభ్యులు తమ తమ కంపెనీల మైనింగ్, రక్షణ, సాంకేతిక, టెక్నాలజీ, యంత్రాల గురించి వివరించారు. ఈ సమావేశంలో జీఎంలు డీవీఎస్ సూర్యనారాయణ రాజు, సాయిబాబు, రఘురాంరెడ్డి, రాంకుమార్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన జీఈసీవో



*చంద్రుగొండ, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం జిల్లా లింగ సమానత్వ కో ఆర్డినేటర్ అన్నామణి సందర్శించారు. కేజీబీవీలో తల్లిదండ్రులతో జరుగుతున్న సమావేశంలో ఆమె పాల్గొన్నారు. విద్యార్థినుల గురించి తల్లిదండ్రులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలను సేకరించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడారు. కొత్త సాంకేతిక పద్ధతుల్లో విద్యార్థినులకు బోధన చేయాలని అన్నారు. పరీక్షలు ఏర్పాటు చేస్తూ వారు చేసే తప్పిదాలను మరోసారి చేయకుండా వారికి అర్ధమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. అనంతరం ఫైళ్లను పరిశీలించారు. కేజీబీవీ ప్రత్యేకాధికారి కవిత ఉన్నారు.

## జూలూరుపాడు సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డీఎస్పీ

*జూలూరుపాడు, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*



వార్షిఖ తనిఖీల్లో భాగంగా కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని శనివారం తనిఖీ చేశారు. ఆఫీస్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పోలీస్ స్టేషనర్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సత్ప్రవర్తనతో మెలగాలని, అంకితభావంతో విధులు నిర్వహించుకోవాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా ఆరోగ్య సమస్యలు, ఇతర సేమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## రెజీనా పాఠశాల వైఖరిపై ఎంఈవోకు వినతి



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*

పాల్వంచలోని రెజీనా స్కూల్‌లో చదువుకుంటున్న విద్యార్థుల్లో హిందువులు కూడా ఉన్నారని, వారిని బలవంతంగా నుదుటన బొట్టు, విబూతి పెట్టుకోనీయకుండా చేయడం సరికాదని, పాఠశాల యాజమాన్యం తీరును బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధికారి ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎంఈవో శ్రీరాంమూర్తిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. హిందువులు ప్రతీ రోజు ఉదయాన్నే స్నానం చేసి బొట్టు, విబూతి పెట్టుకుంటారని, కానీ పాఠశాలలో బొట్టు, విబూదిని బలవంతంగా తుడిచి వేస్తూ హిందూ దేవుళ్ల గురించి చులకనగా మాట్లాడటం సరికాదని అన్నారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## నిబంధనల మేరకు ధాన్యం సేకరించి రైతులు మద్దతు ధర పొందేలా చూడాలి

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*

ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరించి రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందేలా చూడాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కో ఆపరేటీవ్ మార్కెటింగ్ సొసైటీ ద్వారా 8 మండలాల్లో 30 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణకు నియమితులైన సెంటర్ ఇంచార్జిలకు డీసీఎంఎస్ కార్యాలయంలో అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... 2024-25 ఖరీఫ్ సీజన్‌కు గాను వరి ఏ గ్రేడ్ రకానికి రూ.2350, సాధారణ రకానికి రూ.2300 ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు ప్రభుత్వం నిర్ధేవించిన ప్రకారమే ధాన్యం కొనుగోలు చేసి రైతులు ప్రభుత్వ మద్దతు ధర పొందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ సందీప్, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ రాంచందర్‌రావులు పాల్గొన్నారు.

### జర్నలిస్టు సుదర్శన్‌పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

*ఆలేరు ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జర్నలిస్టు నిట్ట సుదర్శన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. శనివారం ఆలేరులోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, ఎంఆర్‌వో తిరుపతి రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాత్రి సమయంలో కాపు కాసి, విచక్షణ రహితంగా కొట్టారని, అతని పరిస్థితి విషమంగా ఉందన్నారు. ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించాలని, దోషులు ఎతంటి వారైనా వెంటనే అరెస్టు చేసి, చట్ట ప్రకారం శిక్షించాలన్నారు.

# రూ.2 కోట్లు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రక్షక కవచాలు పంపిణీ

## ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ

*సత్తుపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులు మరియు కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచాల కిట్లు, నీట్ విద్యార్థులకు దాదాపు రూ. 2 కోట్ల విలువైన చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి,




ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ల చేతుల మీదుగా శనివారం క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందజేయడం జరిగింది. నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన వారు వివిధ ఆనారోగ్య సమస్యలతో బాధపడుతూ హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకున్నటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఐదు మండలాలకు చెందిన 216 మందికి రూ. 61 లక్షా 26 వేలు విలువైన చెక్కులను ఎంపి, ఎమ్మెల్యేలు అందజేయడం జరిగింది. సత్తుపల్లి పట్టణ మరియు మండలానికి చెందినటువంటి 38 మందికి , వేంసూరు మండలంలో 23 మందికి, పెనుబల్లి



మండలంలో 21 మందికి, కల్లూరు మండలంలో 52 మందికి, తల్లాడ మండలంలో 70 మందికి చొప్పున ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా గతంలో పెండింగ్‌లో ఉన్నటువంటి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా మొత్తం దశలవారిగా క్లియర్ చేస్తున్నట్లు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ తెలిపారు. తాను కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 700 మందికి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని ఎంపి రఘురామిరెడ్డి చెప్పారు. కల్లుగీత కార్మికులకు చెట్లు ఎక్కే సమయంలో ప్రమాదాల నుడి రక్షణగా కాటమయ్య రక్షక కవచాలను ప్రభుత్వం నియోజకవర్గంలోని 100 మంది గీత కార్మికులకు రూ. 1 కోటి 30 లక్షల విలువైన కిట్లను ఎంపి, ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్వతశిఖరాలు ఎక్కేటువంటి నిపుణుల సలహాల మేరకు ప్రమాదాలు నివారించేందుకు వీలుపడే కాటమయ్య రక్షక కవచాల కిట్లను ఒకొక్కటి రూ. 13వేల విలువ చేసే కిట్లను 100 మంది గీత కార్మికులు అం దజేయడం జరిగింది. నియోజకవర్గంలోని సత్తుపల్లి మండలంలో 25 మంది, వేంసూరు మండలంలో 28 మంది, పెనుబల్లి మండలంలో 24, కల్లూరు మండలంలో 23 మంది చొప్పున మొత్తం 100



మందికి ఈ రక్షక కవచాలను అందజేయడం జరిగింది. అదే విధంగా నియోజకవర్గంలో నీట్ పరీక్షల్లో ఎంబిబిఎస్ సీట్లు సాధించిన 21 మంది యువతీ,యువకులను సన్మానించి ఆశా స్వచ్ఛంధ సంస్థ ద్వారా ఒకొక్క విద్యార్థికి రూ.5 వేలు చొప్పున రూ. 1 లక్షా 5 వేలను ఎంపి రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, ఆశా స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు డా.మట్టా దయానంద్ చేతుల మీదుగా నగదును అందజేయడం జరిగింది. సత్తుపల్లి మండలంలో 10 మంది, కల్లూరు మండలంలో 8 మంది, వేంసూరు మండలంలో ఇద్దరు, పెనుబల్లిలో ఒకరుచొప్పున ఎంబిబిఎస్ సీట్లు సాధించగా, వీరందరినీ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలంయలో ఎంతో కష్టపడి చదువుకొని ఈ రోజు ఎంబిఎస్ సీట్లు సాధించి సత్తుపల్లి నియోజకవర్గ కీర్తి ప్రతిష్టలు నిలబెట్టార ని, కుటుంబ ఆర్థిక కష్ట నష్టాలను మోస్తూ చదివించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మల్యే దంపతులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కారక్యక్రమంలో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్‌గౌడ్, సిఐ టి. కిరణ్, ఏఎంసి చైర్మన్‌లు దోమ ఆనంద్, భాగం నీరజ చౌదరి, కాంగ్రెస్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, గాదె చెన్నారావు, సుబ్బారెడ్డి తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# నిరుపయోగంగా మార్బుల్ క్వారీలు

## ఉపాధిని కోల్పోతున్న ఏజెన్సీప్రాంత వాసులు

*కామేపల్లి, ప్రభాతవార్త :*

విలువైన మార్బుల్ క్వారీలు దశాబ్దాల తరబడి నిరుపయోగంగా ఉండడంతో ఏజెన్సీ ప్రాంత వాసులు ఉపాధిని కోల్పోతున్న సంఘటన కా మేపల్లి మండలంలో నెలకొంది. అందుకు సంబంధించిన వివరాలు ఏజెన్సీ ప్రాంత వాసులు, కూలీలు, ప్రజాప్రతినిధుల కథనం మేరకు ఇలా ఉన్నాయి... మండల పరిధిలోని కెప్టెన్‌బంజర, జాస్తిపల్లి, ఊట్కూరు గ్రామాల్లో విలువైన నల్ల, తెల్లరంగు మార్బుల్‌క్వారీలు ఉనా న్నయి. సుమారు యాభై ఎకరాల విస్తీర్ణంలో అట్టి క్వారీలు ఉన్నాయి. గతంలో క్వారీలు నిర్వహించడం వలన విలువైన మార్బుల్‌రాయిని స్వదేశంతోపాటు, విదేశానికి ఎగుమతి చేసేవారు. తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా గిరిజనులు, పేదలకు కూలీద్వారా ఉపాధి లభించేది. రవాణా సౌకర్యాలు కూడా జోరుగా సాగేది. ప్రభుత్వం ఏజెన్సీల్లో క్వారీలకు ఏజెన్సీ వాసులద్వారానే క్వారీలను నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలు జారీచేయడంతో క్వారీల నిర్వహణకు బ్రేక్‌పడింది. ప్రభుత్వ నిర్ణయం వలన క్వారీలు నిలిచిపోయాయి. మూడున్నర దశాబ్దాలుగా ఇదే పరిస్థితి నెలకొంది. క్వారీలు నిర్వహించకపోవడంవల్ల అటవీప్రాంతంలో నివశిస్తున్న కూలీలు ఉపాధిని




కోల్పోయారు. 2005లో దివంగత సిఎం డా. వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ఏజెన్సీ ప్రాంతంలోని క్వారీలను ఏజెన్సీ వాసుల ద్వారానే నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. దీంతో ఎపిఎండిసి సంస్థకు అట్టి నిర్వహణ బాధ్యతను అప్పగించింది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా క్వారీల నిర్వహణ

కొరకు జోగ్గూడెం గ్రామానికి చెందిన మాజీ యంపిపి జర్పుల లక్ష్మణ్ నాయక్, పొన్నెకల్లు గ్రామానికి చెందిన లక్ష్మణ్ నాయక్‌లు క్వారీల నిర్వహణ కొరకు ప్రభుత్వానికి దరఖాస్తులను దాఖలు చేశారు. యాభై ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మార్బుల్ క్వారీలపై వారికి స్థలాలను కేటాయించారు. అయితే పూర్తిస్థాయిలో అనుమతులు ఇవ్వకపోవడం, ప్రభుత్వం పెట్టుబడులు ఇవ్వకపోవడంవలన క్వారీలు నిర్వహణ సాగడంలేదు. ఐటిడిఎ అధికారులు కూడా ఈ విషయమై దృష్టి సారించక పోవడంవలన 531, 128 సర్వే నెంబర్‌లో ఉన్న క్వారీలు ఏళ్లతరబడి నిరుపయోగంగా

ఉండిపోయాయి. ఇప్పటికైనా ఈ విషయంను ప్రభుత్వము, ఐటిడిఎ అధికారులు, సంబంధిత అధికారులు పరిశీలించి సత్వరమే క్వారీల ని

ర్వహణకు చర్యలను చేపట్టాలని, క్వారీల నిర్వహణ యజమానులకు పూర్తిస్థాయిలో అనుమతులను ఇవ్వాలని, వాటి నిర్వహణకు అవసరమైన పెట్టుబడులు కూడా ప్రభుత్వమే అందజేయాలని గిరిజనులు, ప్రజాప్రతినిధులు, మండల వాసులు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనా విలువైన

నల్ల, తెలుపురంగు మార్బుల్‌క్వారీలు



పుష్కలంగా ఉన్నప్పటికి వాటిని కొనసాగించక పోవడం వలన అవి మూడున్నర దశాబ్దాలకాలంగా నిరుపయోగంగా ఉండడంతో ఏజెన్సీ ప్రాంత వాసులు ఉపాధిని కోల్పోతున్నారు. అభివృద్ధికి సైతం అంతరాయం కలుగుతుంది. ప్రభుత్వం, ఐటిడిఎ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని ఏజెన్సీ ప్రాంతవాసులకు ఉపాధి కల్పించడం ఎంతైనా అవసరమని ప్రజానీకం పేర్కొంటుంది.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## దార్శనీకుడు రతన్‌టాటా



*చింతకాని అక్టోబర్ 19, ప్రభాతవార్త :*

రతన్ నావెల్ టాటా దేశం గర్వించదగ్గ ఒక జాతి రత్నం అని నాగులవంచ శ్రీఆదర్శ హై స్కూల్ కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పేర్కొన్నారు. పాఠశాలలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో రతన్ టాటా జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రతన్ టాటా ఒక గొప్ప వ్యాపారవేత్త, మానవతావాది, కర్మయోగి అని ఆయన పేర్కొన్నారు. సమయపాలన, విలువ తెలిసిన వ్యక్తి ఆయన నిజమైన భారత రత్నం అన్నారు. నిజాయితీకి, ఈ దేశ కీర్తి ప్రతిష్టలను వ్యాపార దక్షతను ప్రపంచానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన సూచించారు. ఆయన మృతి పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు మౌనం పాటించారు. రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



*ఎర్రుపాలెం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:*

మండలంలోని మామునూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను శనివారం ప్రారంభించారు. హైదరాబాద్ వాస్తవులు విజయశ్రీ పాఠశాలలో రూ.1.50లక్షలతో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. గత 50 సంవత్సరాల నుంచి మామునూరు పాఠశాల విద్యార్థులకు తాగునీటి సమస్య తీర్చేందుకు వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయటం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ పది విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, భవిష్యత్‌లో పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒకరిని ఆదర్శంగా తీసుకొని ఒక డాక్టర్, ఇంజనీర్ కావాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యాంబాబు, ఏసీపీ చైర్మన్ సత్యవతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మారాబత్తుల మోహన్‌రావు, బండారు నర్సింహారావు, అనుమోలు కృష్ణారావు, కామసాని శ్రీనివాసరెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, పీడీ మారాబత్తుల జమలయ్య, భూమయ్య, వెంకమ్మ, శైలజకుమారి, పుల్లయ్య, బాజీ, శంకరయ్య, లక్ష్మీతిరుపతమ్మ, లింగయ్య పాల్గొన్నారు.

# క్రీడా మైదానం లేని పాఠశాల

## ప్రత్యామ్నాయం చూపని పాలకులు

## నిరాశలో క్రీడాకారులు



**దమ్మపేట ఏజెన్సీ,అక్టోబర్,19,ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ స్థాయిలో మిని క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి క్రీడాకారులకు మెరుగైన శిక్షణకు కృషి చేస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ స్థాయితో పాటు మండల కేంద్రాలలోని పాఠశాలల్లో కూడా క్రిడా మైదానలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైన ఉంది.నేటికి మండల కేంద్రంమైన దమ్మపేట జిల్లా పరీషత్ ఉన్నత పాఠశాలకు ఇప్పటి వరకు క్రీడా మైదానం లేదు.ఈ పాఠశాల నుండి గతంలో కబడ్డి,కోకో,లాంగ్ జంప్,పరుగు పందెం,వాలీబాల్,అథ్లెటిక్స్ ,బాల్‌బ్యాడ్మింటన్ వంటి క్రీడలలో క్రీడాకారులు శిక్షణ పొంది జిల్లా,రాష్ట్ర.జాతీయ స్థాయి క్రీడలలో రాణించి ఎన్నో బహుమతులను పాఠశాలకు అందించిన చరిత్ర ఉంది.అంత చరిత్ర కలిగిన దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేడు క్రిడా మైదానం లేక వెనుక పడుతుంది.క్రీడా మైదానం కొరకు గ్రామస్తులు,పూర్వ విద్యార్థులు పాలకులకు విన్నవించి ప్రయత్నాలు చేసినప్పటికిని అవి ఫలించలేదు.పూర్వ విద్యార్థులు గ్రామ ప్రజల సహకారంతో క్రీడా మైదాన స్థలం కొనుగోలుకు గట్టి ప్రయత్నమే చేసినప్పటికి కార్యరూపం దాల్చలేదు.గత ఎమ్మెల్యే,ప్రస్తుత ఎమ్మెల్యేకు పలుమార్లు క్రీడా మైదానం కొరకు గ్రామస్తులు విన్నవించుకున్నారు.కాని వారి ప్రయత్నాలు మాటలకే పరిమితం అయ్యాయని క్రీడామైదానం మాత్రం తీసుకు రాలేక పోయరాని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.మళ్ళీ ఈపాఠశాలకు గత వైభవం తిరిగి రావలంటే క్రీడా మైదానం ఏర్పాటు చేసి అధునిక వనరులను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులకు కబడ్డి, కోకో,వాలీబాల్, రన్నింగ్,లాంగ్ జంప్,జావెలిన్ త్రో వంటి క్రీడలకు పిఈటి శిక్షణ ఇచ్చి రాష్ట్ర,జిల్లా, స్థాయిలో విద్యార్థిని,విద్యార్థులు రాణించేల కృషి చేయాలని గ్రామా ప్రజలు కోరుతున్నారు.

### గతంలోనే క్రీడా మైదానానికి ప్రయత్నలు చేశాం: ఆర్.అజాయ్ కుమార్ పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు ;

పూర్వ వి ద్యార్థుల సంఘం అధ్వర్యంలో గ తంలోనే క్రీడా మైదానానికి ప్ర యత్నలు చేశాం కాని అనాటి పరిస్థితుల దృష్ట్య పాఠశాల వెనుక నున్న ఖాళి స్థలాన్ని స్థల య ం జ వ ా ని ని కొనుగోలు కొరకు ప్రయత్నం చేశాం కాని వారు స్థలం అమ్మకనికి అంగీకరించలేదు.తరువాత క్రమంలో అప్పటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుకు దమ్మపేట పాఠశాలకుక్రీడా మైదానం కావలని కోరాము వారు ప్రయత్నిస్తానన్నారు.ప్రస్తుత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎన్నికల సమయంలో తప్పనిసరిగా క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.కాని ఇంత వరకు కార్యరూపం దాల్చాలేదు.వారు ఇచ్చిన మాటను నిలుపుకోవాలి.



### విద్యార్థులు క్రీడా రంగంలో వెనుకబడుతున్నారు: పాకానటి శ్రీను ; విద్యా కమిటిచైర్మన్

పాఠశాలలో క్రీడా మైదానం లేక విద్యార్థిని, వి ద్యార్థులు క్రీడా రంగంలో వెనుకబ డుతున్నారు. మం డల, ని యోజ కవర్గస్థా యిలో జరిగే ఆటల పోటిలో పాల్గోన లేక పోతున్నారు. మం డల కేంద్రంలో ఉన్నటు వంటి పాఠశాలకు క్రీడా మైదానం లేకపోవటం చాల బాధకరం.రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ స్థాయిలో క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంచాటనికి మిని స్టేడియంలు నిర్మిస్తుంది. అలాగే మండల కేంద్రాలలో ఉన్నా పాఠశాలలకు కూగా క్రీడా మైదానలు ఏర్పాటు చేయాలని కోరారు.





## నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, ఒక దళ సభ్యుడి లొంగుబాటు

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర నిషేదిత పార్టీ చర్ల ఏరియాకు చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, ఒక దళ సభ్యుడు జిల్లా పోలీసులు, 141 బెటాలియన్, సీఆర్‌పీఎఫ్ అధికారుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోవడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఎస్పీ కార్యాలయంలో విలేఖరులకు వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్‌కు చెందిన పోడియం మంగు అలియాస్ దేవేందర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి చెందిన మడివి అడిమే అలియాస్ అనూష, ఆంధ్రప్రదేశ్ ఎటపాక పీఎస్ పరిధిలోని కుడం సోమల్‌లు లొంగిపోయినట్లు తెలిపారు. ఈ ముగ్గురు 2018-19 సంవత్సరంలో నిషేదిత మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీలో బీకే-ఏఎస్ఆర్ డివిజన్లలోని చర్ల ప్లటూన్‌లో సాయుధ దళ సభ్యులుగా చేరారు. అనంతరం పొడియం మంగు, అడిమే ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులుగా ప్రమోషన్ పొందారు. ఇప్పటి వరకు వీరి ముగ్గురు నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ చర్ల ప్లటూన్‌లో పనిచేయడం జరిగింది. వీరి ఒక్కొక్కరిపై నాలుగు లక్షల రివార్డు ఉంది. జిల్లా పుఓలీసులు ఏర్పాటు చేసిన ఆపరేషన్ చేయూత ద్వారా కౌన్సిలింగ్ కార్యక్రమంలో హాజరైన కుటుంబ సభ్యులు మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులను బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తునార్నరని, ఇందులో భాగంగానే జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని వీరు లొంగిపోయినట్లు తెలిపారు.

## 25న ఖమ్మంకు మందకృష్ణ మాదిగ రాక

**ఎంఆర్‌పిఎస్, ఎంఎస్పి సంఘాల ఖమ్మం ఉమ్మడి జిల్లా సదస్సును జయప్రదం చేయండి**

**ఖమ్మం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



అంబేద్కర్ భవన్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఎంఎస్పి మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ హాజరై వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గౌరవిస్తూ ఆగస్టు 1న నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే వర్గీకరణ చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని ప్రకటించాలని కానీ ఆచరణ చేయటం లేదని విమర్శించారు. ఈ నెల 25న ఖమ్మం టీఎన్జీవోస్ ఫంక్షన్‌హాల్‌లో జరిగే మాదిగల ధర్మయుద్ధ మహాసదస్సుకు వేలాది మంది వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల నరసింహారావు మాదిగ, ఎంఎస్పి ఖమ్మం నగర అధ్యక్షులు తూరుగంటి రాము మాదిగ, ఎంఆర్‌పిఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు బాకీ శ్రీను మాదిగ, ఎంఆర్‌పిఎస్ రఘునాథపాలెం మండల అధ్యక్షులు మంద గోపాలరావు మాదిగ, ఎంఎస్పి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు దుడ్డేలా సైదులు, ఎంఆర్‌పిఎస్ ఖమ్మం నగర నాయకులు సూరేపల్లి వెంకటరత్నం, తగరం వెంకన్న, కుక్కల శ్రీను, బెల్లంకొండ రాకేష్, దేవరకొండ రాము, కత్తుల శ్రీను, చిప్పలపల్లి వీరస్వామి పాల్గొన్నారు.




## మహిళా బహిరంగ సభను జయప్రదం చేయండి

**- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరళ**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ఈ నెల 21న కొత్తగూడెం పట్టణంలో జరుగుతున్న మహిళా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఇఫ్టూ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ఈ నెల 21వ తేదీన సోమవారం మద్యాహ్నం ఒంటిగంటకు పాత డిపో సెంటర్ నుంచి ర్యాలీ, 2 గంటలకు సూర్యాప్యాలెస్ ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో బహిరంగ సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభలో ఐద్వా జాతీయ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందాకారత్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, అదే విధంగా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలె, జాతీయ అధ్యక్షురాలు పీకే, మిడియం బాబురావు, పుణ్యవతి, సుదా సుందర్ రామన్ తదితరులు పాల్గొంటారని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎం.జ్యోతి, ఇందిరా, లక్ష్మీలు పాల్గొన్నారు.

## విలేఖరిపై దాడి అమానుషం

**- దాడిని ఖండించిన పాత్రికేయ సంఘాలు, పాత్రికేయులు**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజును కలిసి వినతి పత్రం అందజేత**

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**

జిల్లాలోని ఇల్లెందులో గురువారం రాత్రి విలేఖరి సుదర్శన్‌పై దుండగులు మారణాయుధాలతో దాడి చేయడం అమానుషమని కొత్తగూడెం పాత్రికేయ సంఘాలు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు. సుదర్శన్‌పై దాడిని నిరసిస్తూ దాడి చేసి వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, పాత్రికేయ సంఘాలు పాత్రికేయులు శనివారం ఎస్పీ రోహిత్‌రాజును కలిసి వినతి పత్రాన్ని అందించారు. సుదర్శన్‌పై దాడి జరిగిన కొన్ని గంటల్లోనే నింధితులను అరెస్టు చేయడం, అందుకు ఎస్పీ చొరవ తీసుకున్నందుకు పాత్రికేయులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడారు. ఇటువంటి సంఘటనలు మున్ముందు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, పాత్రికేయులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా పాత్రికేయులు విధి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా, ఎవరైనా దాడి చేసే అవకాశాలు ఉన్నా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని దాడి చేసే అవకాశాలు ఉన్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని పాత్రికేయులు సూచించారు. ఎస్పీని కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) 143 జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ షఫీ, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్‌రెడ్డి, టెంజు జిల్లా అధ్యక్షుడు వట్టికొండ రవి, టీయూడబ్ల్యూజే ఇమంది ఉదయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఎర్రా ఈశ్వర్, జాయింట్ సెక్రటరీ సత్యనంద్, పొనిశెట్టి రమేష్, దాసరి వెంకటేశ్వర్లు, అబ్జల్ పఠాన్, మోటమర్రి రామకృష్ణ, సీమకుర్తి రామకృష్ణ, శ్రీనివాస్, క్రాంతికుమార్, సురేష్, ఠాకూర్ సింగ్, డేవీడ్ జాన్సన్ బాబు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, వివిధ పాత్రికేయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి





**జిల్లా సహకార అధికారి - జి.గంగాధర్**

**రేపటి నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి**

**ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి**

**ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి అక్టోబర్ 19**

ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా సహకార అధికారి జి.గంగాధర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పిఏసీఎస్‌లద్వారా ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా సహకార అధికారి జి.గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించి, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్ని బ్యాగులు, ప్యాడ్ క్లినర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని, సదరు సమాచారం ప్రత్యేక అధికారులకు తహాశీల్దార్లకు అందజేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగునీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్నరకాల ధాన్యం కొనుగోలుపై అదనంగా రూ.500 ఇస్తున్న వివరాలను టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర, రైతులు తీసుకురావాల్సిన డాక్యుమెంట్లు మొదలగు వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సోమవారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. సన్నరకం ధాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధృవీకరిస్తారన్నారు. ఏఈఓ టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్‌ను పరిశీలించి కాంటా పెట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్‌లైన్‌లో ఎంటర్ చేసి ట్రక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలన్నారు.వర్షం వల్ల ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సన్నవడ్లు తడిస్తే రంగు మారుతాయని, కాబట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అను మతించిన మిల్లులకు మాత్రమే వడ్లు పంపాలని డిసిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్లు ఎండి, ఆసీఫ్ అన్వర్, టి.వెంక టేశ్వర్లు, ఎఫ్సిఐ టెక్నీకల్ అసిస్టెంట్ రాంచం దర్, పిఏసిఎస్ సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, మానిటరింగ్ అధికారులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

# ఇన్సూరెన్స్‌ను చెల్లించండి

**ఖమ్మం లీగల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచకు చెందిన కిషోర్ కన్‌స్ట్రక్షన్ ప్రోపరైటర్ కిషోర్‌కు చెందిన టిప్పరకు జరిగిన ఆక్సిడెంట్‌లో వాహనానికి జరిగిన నష్టానిక చోళా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు ఫిర్యాదికి ఇన్సూరెన్స్ కింద రూ.1,37,000/-లతో పాటు నష్టపరిహారం కింద రూ.10,000/-లు ఖర్చుల క్రింద రూ.10,000/-లను చెల్లించాలని ఖమ్మం జిల్లా వినియోగదారులు వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్ వి.లలిత, సభ్యురాలు ఏ.మాధవీలత తీర్పునిచ్చారు. కేసు వివరాలు కిషోర్ కన్‌స్ట్రక్షన్ ప్రోపరైటర్ వి.కిషోర్ పాల్వంచలో నవ లిమిటెడ్ కంపెనీలో తనకు గల టిప్పర్‌ను ట్రాన్స్‌పోర్ట్ కొరకు ఉపయోగించినారు. తన టిప్పర్‌కు ది.16.11.2022న చోళా ఇన్సూరెన్స్ తీసుకున్నాడు. తర్వాత ఆ టిప్పర్ 27.09.2023న ఆక్సిడెంట్‌కు గురి అయింది. ఆ విషయాన్నిచోళ ఇన్సూరెన్స్‌కు తెలియజేసినప్పటికి వారు పట్టించుకోకపోవడంతో ఫిర్యాదిదారుడు తన న్యాయవాది మువ్వా నాగేశ్వరరావు ద్వారా ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించాడు. ఇట్టి కేసును పరిశీలించిన ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ పై విధంగా తీర్పునిచ్చారు.



# అధికారులతో సమీక్ష చేపట్టిన కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

నగరంలో మున్సిపల్ కార్యాలయంలో శనివారం అధికారులతో లేఔట్ కమిటీ మీటింగ్‌ను మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 18ఫైల్స్ పెట్టగా అందులో 6 అప్రూవల్ అవ్వగా మిగతా వాటిని వివిధ శాఖల నుంచి ఎన్‌ఓసి ఉంటే మళ్లీ డిఎల్సి మీటింగ్‌లో వాటిని పరిశీలిద్దామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌సిడిసి, ఇరిగేషన్ అధికారులు, ఆర్‌అండ్‌బి అధికారులు, ఎన్‌ఎస్‌పిడిసిఎల్ అధికారులు, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే రికార్డ్స్ అధికారులు, డిటిసిపిఓ, పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్ అధికారులు, తహాశీల్దార్‌లతో కలిసి డిస్టిక్ లేఔట్ కమిటి మీటింగ్ తీసుకొని లేఅవుట్‌లని పరిశీలించడం జరిగింది.

# సిటి స్కాన్, టిఫా సేవలు వెంటనే పునరుద్ధరణ చేయాలి : సిపియం



**ఖమ్మం అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌లో పేద, మద్యతరగతి ప్రజలకు సేవలు అందించే సిటి స్కాన్, టిఫా సేవలను వెంటనే పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్‌కు సిపియం పార్టీ టూ టౌన్ కమిటీ ఆద్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా సిటి స్కాన్ సేవలు నిలిచిపోయాయని పేదలకు, మద్యతరగతి ప్రజలకు సేవలు అందించే సిటి స్కాన్‌ను వెంటనే అందుబాటులో తేవాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులు,పక్షవాతం బాధితులకు ఇతర వ్యాదులకు అత్యవసరమైన సీటీ స్కాన్ నిలిచిపోవడంతో ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లడం వల్ల ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మహిళలకు ఉపయోగపడే టిఫా స్కానింగ్ మిషన్‌పనిచేయడం లేదు అని 30లక్షల ఖర్చు పెట్టినా ఉపయోగం లేకపోవ డంతో మహిళలు బయట ప్రైవేటు ఆసుపత్రిలో డబ్బులు పెట్టి స్కానింగ్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని చెప్పారు. సిటి స్కాన్‌కు, టిఫా స్కానింగ్‌కు ఒక్కొక్కరికి మూడు వేలు పైగా ఖర్చు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత కాలంగా త్రాగునీటి సౌకర్యం సరిగా లేదు అని వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.గుండె సంబంధించి వెంటనే ఒక పర్మినెంట్ డాక్టర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూటౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు రమేష్, భద్రం, ఉపేంద్ర,సాగర్, నాగరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా టేబుల్ టెన్నిస్ టీమ్‌ల ఎంపికలు

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**



ఉమ్మడి ఖమ్మం జిల్లా 14 సంవత్సరాల బాల బాలికల టేబుల్ టెన్నిస్ ఎంపికలను భద్రాద్రి స్కూల్ గేమ్స్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్‌కుమార్ శనివారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ప్రారంభించారు. ఈ ఎంపికలకు ఉమ్మడి జిల్లాల నుంచి దాదాపు 50 మంది బాలబాలికలు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. నవంబర్ చివరి వారంలో మెదక్ నందు జరిగే రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ నందు ఈ రోజు ఎంపిక కాబడిన బాల బాలికలు ఖమ్మం ఉమ్మడి జిల్లా తరపున పోటీల్లో పాల్గొంటారు. ఈ ఎంపికల నిర్వహణని ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి ఓలేటి సాంబమూర్తి, ప్రేమ్ నిరంజన్, ఖమ్మం టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ట్రెజరర్ పరిటాల చలపతి, జాయింట్ సెక్రటరీ షేక్ మజ్హూర్, సభ్యులు లాలయ్య, ఎంపికలను పర్యవేక్షించారు. బాలు జట్టుకి ఎంపికైన వారి వివరాలు షేక్‌సోహెల్ ఫజల్, ఖమ్మం గౌరీశెట్టి, చార్విక్, ఖమ్మం కోటగిరి హితేష్, శ్రీరంగ తల్లాడ,ఈలప్రోలు తరుణ్ తల్లాడ, ఈలప్రోలు హరి తల్లాడ, సోమశేఖర్ అశ్వాపురం ఏఈసిఎస్ మహమ్మద్ అనాస్, శ్రీ విద్య చైతన్య పబ్లిక్ స్కూల్ ఖమ్మం బాలికల వివరాలు బొంతు సాయిశివాని చైతన్య పబ్లిక్ స్కూల్ షేక్ జవేరియా బాల భారతి విద్యాలయ తల్లాడ, తోట అక్షయ బాల భారతి విద్యాలయ తల్లాడ పి.హర్షిత, టిఎస్‌డబ్ల్యూ ఆర్‌ఎస్ నేలకొండపల్లి షైనీ డిఎవి పబ్లిక్ స్కూల్ పాల్వంచ, రోజా షా డిఎవి పబ్లిక్ స్కూల్ పాల్వంచ ఎంపికైనట్లు గేమ్స్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్‌కుమార్, ఖమ్మంజిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసింహామూర్తి తెలిపారు.

# నేడు నెల నెలా... వెన్నెల

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

నెల నెలా... వెన్నెల 87వ నెల కార్యక్రమం ఆదివారం భక్తరామదాసు కళాక్షేత్రంలో వుంటుందని నిర్వాహకులు అమరజీవి అన్నా బత్తుల రవీంద్రనాద్ కళా సాంస్కృతిక సంస్థ అద్యక్ష కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్‌రావు, అన్నాబత్తుల సుబ్రహ్మణ్యకుమార్‌లు కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగబత్తిని రవిలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల కార్యక్రమంలో భాగంగా ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ వారి హాలికులు సేమమా..? నాటిక ప్రదర్శన ఉంటుందని, స్దానిక కళాకారుల కళారూపాలు ఉంటాయని అన్నారు. కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా ప్రముఖ విద్యావేత్త వంగా సాంబశివారెడ్డి, బొమ్మ ఎడ్యుకేషనల్ ఇన్సిట్యూట్స్ చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు వై.విక్రమ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు తదితరులు హాజరవుతారని తెలిపారు. కావున రైతు జీవితం ఇతి వృత్తంలో కొనసాగే ఈ నాటిక ప్రదర్శనకు కళాకారులు, కళాభిమానులు ఖమ్మం నగర ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.




# విద్య,వైద్యంపైనే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

-విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
-ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఓ గోల్ పెట్టుకోవాలి
-భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్

*మణుగూరు,(ప్రభాతవార్త), అక్టోబర్19 :*

విద్యా, వైద్యంపైనే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాలిటెక్నికల్ కాలేజీలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు బాధ్యతగా చదువు కోవాలన్నారు. తల్లి దండ్రులకు, కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ప్రతి విద్యార్థి చెడుకు దూరంగా ఉండాలని, మంచి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. మణుగూరు పాలిటెక్నిక్ కళాశాలను ఫస్టు గ్రేడ్‌కు తీసుకురావాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మంచి శిక్షణ తీసుకుని ఉద్యోగాలు సంపాధించాలని అన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు సుమారు రూ. 2లక్షల 50వేల విలువగల జనరల్‌స్టడీబుక్స్, టెస్ట్ బుక్స్ అందించిన పివోకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ స్కూల్స్, కాలేజీలు బాగుండాలంటే దాంట్లో పనిచేసే సిబ్బంది, ప్రిన్సిపాల్ బాధ్యతగా పనిచేయాలన్నారు. అప్పుడే విద్యార్థులు విద్యాపరంగా ముందుకు




పోతారని అన్నారు. ముఖ్యంగా ఒకటోవ తరగతి నుంచి ఐదోవ తరగతి వరకు చదువుకునే పిల్లల విద్యపై ప్రత్యేక దృష్టిపెట్టనని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఓ గోల్ పెట్టుకోవాలి అన్నారు. కృష్ణసాగర్‌లో రూ. 80 కోట్ల వ్యయంతో 10 ఎకరాల20 గుంటల స్థలంలో పాలిటెక్నిక్ కళాశాలను అన్ని వసతులతో త్వరలో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ నాగమునినాయక్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. భద్రయ్య, తాహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపిడీవో శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలి

- మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌కు

సామాజిక కార్యకర్త కర్నె రవి వినతి

*మణుగూరు,(ప్రభాతవార్త), అక్టోబర్19 :*



మణుగూరు మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె రవి శనివారం కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. పినపాక నియోజకవర్గం పూర్తి ఏజెన్సీ ప్రాంత కావడంతో ప్రైవేట్ విద్యా సంస్థలు స్కూల్స్. కళాశాలల్లో అధిక ఫీజులు వసూళ్ల చేస్తున్నారని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## రామానుజవరం- పగిడేరు హైలెవల్ బ్రిడ్జీ నిర్మాణంకు రూ.1.20 కోట్ల నిధులు

-పినపాక ఎమ్మెల్యే పాయం

*మణుగూరు,(ప్రభాతవార్త), అక్టోబర్19 :*



మణుగూరు మండలం రామానుజవరం-పగిడేరు గ్రామాల మధ్య హైలెవల్ బ్రిడ్జీ నిర్మాణంకు రూ. 1.20 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన శనివారం మణుగూరులో విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రామానుజవరం- పగిడేరు గ్రామాల మధ్య ఉన్న చప్టా పూర్తిగా దెబ్బతిన్నదని అక్కడ హై లెవల్ బ్రిడ్జీ నిర్మాణం కోసం ప్రతి పాధనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపడంతో రూ. 1.20 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు త్వరలోనే బ్రిడ్జీ నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఈ హై లెవల్ బ్రిడ్జీ నిర్మాణం కోసం నిధులు తీసుకువచ్చిన ఎమ్మెల్యే పాయంకు ఆయా గ్రామల ప్రజలు, పలు రాజకీయ పార్టీల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

- హై లెవల్ బ్రిడ్జీకి నిధులు మంజూరు పట్ల హర్షం

మణుగూరు మండలం రామానుజవరం-పగిడేరు గ్రామాల మధ్య హైలెవల్ బ్రిడ్జీ నిర్మాణంకు రూ. 1.20 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు కృషి చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీలో 30 కుటుంబాలు చేరిక

*మణుగూరు,(ప్రభాతవార్త), అక్టోబర్19 :*

మణుగూరు మండల రామానుజవరం గ్రామానికి చెందిన 30 కుటుంబాల వారు శనివారం మడకం కృష్ణ ఆధ్వర్యంలో శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు సమక్షంలో శనివారం బీజేపీలో చేరారు. అందరికీ ఆయన బీజేపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ నాయకులు బిక్షపతి, రవి, హరిప్రసాద్, అశోక్, కృష్ణ, తిరుపతి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

-మణుగూరు డీఎస్పీకి

టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నాయకులు వినతి

*మణుగూరు,(ప్రభాతవార్త), అక్టోబర్19 :*



ఇల్లందులో జర్నలిస్టుపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు డివిజన్ టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్)ఆధ్వర్యంలో నాయకులు శనివారం మణుగూరు డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లందులో జర్నలిస్టు నిట్టా సుదర్శన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు, ఈ దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్, వి. కృష్ణమోహన్, రాపర్తి శ్రీహరి, కనుకు రమేష్, రామిరెడ్డి, దాసరి వెంకట్, మిట్టపల్లి శ్యామ్, రాజేంద్రప్రసాద్, ఉల్లి రామారావు, పులిపాటి పాపారావు, సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

ఎంఇఓ నాగయ్య

*పినపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త*



మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు పాఠశాలల్లో సమయ పాలన పాటించాలని ఎంఇఓ కె.నాగయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి నూతనంగా ఉపాధ్యాయులుగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులందరూ కృషి చేయాలన్నారు. అనంతరం రిసోర్సు పర్సన్ శ్రీకాంత్, విద్యాంజలి ఎమ్మిల్సీ ఓటుహక్కు నమోదు తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. డిప్యూటీ తహసీల్దార్ సమ్మయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీదేవికి న్యాయం చేయాలి

-మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీకుమారి

*మణుగూరు,(ప్రభాతవార్త), అక్టోబర్19 :*



మణుగూరు మున్సిపాలిటీలోని మెప్మాలో పనిచేసిన శ్రీదేవికి న్యాయం చేయాలని మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీ కుమారి ప్రభుత్వాన్ని కోరారు. మణుగూరు మున్సిపాలిటీలోని మెప్మాలో తనకు అన్యాయం జరిగిందని, తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా నిరహార దీక్ష చేస్తున్న మెప్మా బాధితురాలు శ్రీదేవికి శనివారం మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీకుమారి ఆధ్వర్యంలో మహిళలు మద్దతు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, మున్సిపాలిటీ అధికారులు వెంటనే శ్రీదేవికి న్యాయం చేయాలని లేని పక్షంలో ఆందోళన పెద్ద ఎత్తున చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు బి.సమ్మక్క, డి.నిర్మల, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల మాధ్యమం టీచర్ డిప్యుటేషన్ పట్ల పేరెంట్స్ ఆగ్రహం

*అశ్వాపురం,అక్టోబర్19,ప్రభాతవార్త*

మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లం బోధించే టీచర్ మంజుల భద్రాచలం పాఠశాలకు డిప్యుటేషన్‌పై వెళ్లడంపట్ల పేరెంట్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ సమావేశం ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపి వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది.సమావేశానికి పేరెంట్స్ అధికసంఖ్యాలో హాజరైనారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థుల హాజరుశాతం తగ్గుతుందని,పేరెంట్స్ తమపిల్లలు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా కృషి చేయాలని,పిల్లలను టీవీలకు మొబైల్స్‌కు దూరంగా వుంచాలని,ముఖ్యంగా పదవతరగతి పిల్లల చదువుపట్ల పేరెంట్స్ శ్రద్ధ వహించాలని కోరారు.ఎస్ఎంసీ అనుమతి లేకుండా ఆంగ్లం బోధించే టీచర్‌ను ఎలా డిప్యుటేషన్‌పై పంపించారని పేరెంట్స్ ప్రధానోపా ధ్యాయుడిని అడుగగా,దసరా సెలవులలో జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలమేరకు పంపాల్సి వచ్చిందని ప్రధానోపా ధ్యాయుడు తెలిపారు.ఆంగ్లం,తెలుగు మీడియంలో బోధించే పాఠశాలలో ఇద్దరు ఆంగ్లం బోధించే టీచర్లు తప్పకుండా వుండాలనే ఆలోచన జిల్లా ఉన్నతాధికారులకు లేదా అంటూ పేరెంట్స్ ప్రశ్నించారు.గత సంవత్సరం అధ్యాపకులు పూర్తి స్థాయిలో వుండటం వల్లనే మండలంలో మన పాఠశాల పదవ తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్ఎంసీ కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న తెలిపారు.ఇప్పటికైనా మండల,జిల్లా విద్యాశాఖాధికారులు స్పందించి పాఠశాలకు ఆంగ్లం బోధించే టీచర్‌ను నియమించాలని, లేనిపక్షంలో గ్రీవెన్స్ డే రోజు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పేరెంట్స్ తెలిపారు.

# నాలుగు దశాబ్దాలుగా అష్టకష్టాలు పడుతున్న అన్నదాతలు

### ఊటవాగుపై ప్రాజెక్టు నిర్మించాలి

### చిరకాల స్వప్నాన్ని నెరవేర్చాలి

కామేపల్లి, ప్రభాతవార్త:

ఏజెన్సీ ప్రాంతంలోని అన్నదాతలు నాలుగు దశాబ్దాలుగా అష్టకష్టాలు పడుతున్న సంఘటన ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలో నెలకొంది. అందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే... 40ఏళ్లకు పైగా రైతులు తమ కలను సాకారం చేసుకోవాలని పరితపిస్తున్నారు.అయినా అటి కల నెరవేరకపోగా వారి ఆశలు ఆవిరైపోతున్నాయి.కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామశివారులో అటవీప్రాంతంలో ఉన్న ఊటవాగుపై ప్రభుత్వం ప్రాజెక్టును నిర్మిస్తే ఏజెన్సీ ప్రాంతమైన మండలంలో 20వేల ఎక రాలకు సాగునీరు లభిస్తుంది.ఈ విషయమై దశాబ్దాల తరబడి రైతులు, గిరిజనులు అధికారులు, ప్రజాప్రతినిధులకు ఏకరవు పెట్టుకున్నా ఫలితం లేకుండాపోయింది.సింగరేణి మండలం చీమలపాడు అటవీప్రాంతంనుండి గాదెపాడు, ఊట్కూరు చెరువులనుంచి



ఊటవాగుకు నీరు చేరుతుంది.ఊటవాగు ద్వారా నీరంతా వెళుతుంది.ఊటవాగు ప్రవహించే రెండు గుట్టల మధ్య ప్రాజెక్టును ఏర్పాటు చేసినట్లయితే నీరంతా నిల్వ ఉంటుంది.దీంతో నీటిని ఊట్కూరు చెరువు నుంచి మండల పరిధిలోని కామేపల్లి, పాతలింగాల, కొండాయిగూడెం, నిమ్మవాగుద్వారా ముచ్చర్ల, జాస్తిపల్లి, మద్దులపల్లి చెరువులకు మళ్ళించవచ్చును.ఊటవాగులో నీరంతా ప్రస్తుతం వృధాగా పోతుంది.ఒక్కసారి పంట పండించేందుకే రైతులు పడరాని పాట్లు పడుతున్నారు.ప్రాజెక్టు నిర్మాణం జరిగితే ఈ ప్రాంత రైతులు ఖరీఫ్‌తోపాటు, రబీలోకూడా పంటలు పండించుకునే అవకాశాలు మెండుగా



ఉన్నాయి.2006లో ఇల్లందు-ఖమ్మం ప్రధాన రహదారిలోని తాళ్లగూడెంలో జరిగిన ప్రజాపథం సభలో నాటి దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు.అనంతరం సంబంధిత అధికారులు ఆ విషయంను విస్మరించడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఈ విషయమై దృష్టి సారించి ఊటవాగు ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మించి రెండు పంటలు పండేలా కృషి చేసి తమ కష్టాలను తొలగించాలని రైతులు డిమాండ్‌చేస్తున్నారు.లేని యెడల ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## విలేకర్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



ఇల్లందు, ప్రభాతవార్త, అక్టోబర్ 19:

ఇల్లందు మండలానికి చెందిన పాత్రికేయుడు నిట్ట సుదర్శన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఇల్లందు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం డీఎస్పీ కార్యాలయంలో వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లందు ప్రెస్‌క్లబ్ విలేకరుల మాట్లాడుతూ.... నిట్ట సుదర్శన్‌ను జగదాంబగుంపు వద్ద విచక్షణ రహితంగా దాడి చేశారన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుర్రం రాజేష్, కార్యదర్శి రాజేష్, సభ్యులు మధు, రమేష్, సంతోష్, రాజశేఖర్, కృష్ణ, శేషగిరిరావు, డానియల్,సురేంద్రబాబు, నందు, విజ్ఞన్ రవి, చాంద్ పాల్గొన్నారు.

## విలేకర్ సుదర్శన్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి



టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 19:

ఇల్లందు మండలానికి చెందిన పాత్రికేయుడు నిట్ట సుదర్శన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఇల్లందు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా టేకులపల్లి ప్రెస్‌క్లబ్ విలేకరులు మాట్లాడుతూ.... నిట్ట సుదర్శన్‌ను జగదాంబగుంపు వద్ద విచక్షణ రహితంగా దాడి చేశారన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. టేకులపల్లి ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బానోత్ దస్రు, తెడోజ్ సందీప్, రాయల ప్రశాంత్, చిర్రా సర్వేష్, రాము, టేకులపల్లి విలేకరులు తోటకూరి జయంత్, రాంచందర్ పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీ వాసులకు టార్పాలిన్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లోని, సింగరేణి యాజమాన్యం బాంబ్ బ్లాస్టింగ్‌ల వల్ల ఇల్లు దెబ్బతిన్న బాధితులకు టార్పాలిన్‌లను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. దయానంద్ విజయ్ కుమార్‌ల శనివారం పంపిణీ చేయడం జరిగింది. కిష్టారం ఓపెన్ కాస్టులోని బాంబ్ బ్లాస్టింగ్ ప్రభావం వల్ల కిష్టారం ఎస్సీ కాలనీలోని ఇళ్ల బీటలువారుతున్నాయని సింగరేణి యాజమాన్యానికి బాధితులు పలు మార్లు విన్నవించుకోవడం జరిగింది. కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు ఆధ్వర్యంలో సిఎస్ఆర్ నిధుల సహకారం తో ఎస్సీ కాలనీకి చెందిన 12 మందికి ఇళ్ల పై కప్పుకు వేసుకునేందుకు ఉపయోగపడే టార్పాలిన్‌లను ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎసి చైర్మన్ దోమ ఆనంద్, కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, గ్రామ ప్రముఖులు తదితరులున్నారు.

## పిడుగుపాటుకు ఎద్దు మృతి

టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 19:

టేకులపల్లి మండలంలోని తావుర్యతండా పంచాయతీ గ్రామానికి చెందిన ఓ రైతు ఎద్దు శనివారం కురిసిన భారీ వర్షానికి మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...టేకులపల్లి మండలంలోని తావుర్యతండా గ్రామానికి చెందిన ధరంసోత్ సిరి అనే రైతు ఎద్దు చేనులో శనివారం కురిసిన వర్షానికి మృతిచెందింది. ఎద్దు విలువ 50వేలుపైనే ఉంటుందని రైతు తెలిపాడు.

## భూ నిర్వాసితులకు హై కోర్టు తీర్పు అమలు చేయాలి



టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 19:

టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓసీ ఫిట్ 3 నిర్వాసితులకు హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని టేకులపల్లి రాజకీయ, కార్మిక జేఏసీ కన్వీనర్ లక్కినేని సురేందర్‌రావు, కల్తి వెంకటేశ్వర్లు , భూక్య దళ్‌సింగ్, ధర్మపురి వీరబ్రహ్మాచారి డిమాండ్ చేశారు. టేకులపల్లి మండల కేంద్రంలో శనివారం సమావేశంలో వారు మాట్లాడుతూ...హై కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తక్షణమే సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల దశలవారిగా ఆందోళనలు చేపడుతామని అన్నారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు డీ ప్రసాద్, జర్పుల సుందర్, రాంచందర్, చీమల సత్యనారాయణ, బొమ్మెర ప్రసాద్ పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పును అమలు చేయాలి

టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 19:

టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓసీ ఫిట్ 3 నిర్వాసితులకు హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ అన్నారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితల గని ఆవరణలో శనివారం నిర్వాసితులతో కలిసి ఆందోళన చేశారు. హైకోర్టు తీర్పును తక్షణమే అమలు చేయాలని పీఓకు వినతి పత్రం అందజేసి ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నరసింహారావు, వీరన్న, పూనెం స్వామి, చంద్రశేఖర్, కోటేశ్వరరావు,సమ్మయ్య, ముక్కమ్మ,కృష్ణ, రామా, సుభాష్, చంద్రబోస్ పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



ఇల్లందు, ప్రభాతవార్త, అక్టోబర్ 19:

మహిళల సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 21,22,23 తారీకుల్లో కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఇల్లందు అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) మండల కార్యదర్శి ఆలేటి సంధ్య అన్నారు. ఇల్లందులో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో శనివారం ఆమె మాట్లాడారు....మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు,హత్యలు జరుగుతున్నాయని, చిన్నారుల నుంచి పెద్ద వయస్సు మహిళల వరకు మానవమృగాలు అఘూయిత్యాలకు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు కేంద్ర ప్రభుత్వ నివారించడంలో విఫలం చెందిందని అన్నారు.ప్రతి మహిళ ఓ రుద్రమదేవిలా, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యంలా ఉద్యమించాలని అన్నారు.ప్రతి మహిళ ఈ నెల 21న జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు ఏం లక్ష్మీ, కాంతమ్మ, తాటూరి పద్మ, సీఐటీయూ నాయకులు సుల్తానా, మరియా, పి లక్ష్మీ, సుజాత, కోటమ్మ, నీల, మీనాక్షి, రాణి, మనీ, సంతోష, పాల్గొన్నారు.

## ఇల్లందు ఏరియాలో వాహనాల నిర్వహణకు టెండర్ల ఆహ్వానం..

ఇల్లందు, ప్రభాతవార్త, అక్టోబర్ 19:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జేకే ఉపరితలగని,ఏరియా హస్పిటల్ నందు అద్దె వాహన నిర్వహణకు 1 నాన్ ఏసీ జీప్, 1 అంబులేన్స్, కొరకు టెండర్లకు కోరడమైనదని ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఈ నెల 21 నుంచి నవంబర్ 11 మధ్యాహ్నం వరకు దరఖాస్తు సమర్పించాలని కోరారు.

## కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ



*కొత్తగూడెం, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:*

కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఇల్లెందు అతిథి గృహంలో శనివారం నిర్వహించారు. ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంలు కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ, తెల్లం వెంకట్రావ్‌లతో కలిసి గౌడ కులస్తులకు వాటిని అందించారు. ఈ సందర్భంగా ఎంపీలు మాట్లాడుతూ... గీత కార్మికుల రక్షణకు ప్రభుత్వ కాటమయ్య రక్షణ కవచాల కిట్లు గౌడ అన్నలకు ఉచితంగా పంపిణీ చేస్తుందని అన్నారు. గౌడ అన్నలు తమ వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల వల్ల చాలా మంది మరణానికి, శాశ్వత వైకల్యానికి గురవుతున్నారని, వీటిని అరికట్టడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. రక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్లపైకి వెళ్లినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, ప్రభుత్వం వీటిని ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మొత్తం 83 మందికి రూ.12 వేలు ఖర్చుతో వీటిని అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కిష్టా గౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఇందిరా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బైరి నరేష్‌ను కలిసిన కొమ్ము ప్రసాద్

*కూసుమంచి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త) :*



మూఢనమ్మకాల నిర్మూళన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి నరేష్‌ను దళిత, బహుజన పక్షపాతి కొమ్ము ప్రసాద్ హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం కొమ్ము ప్రసాద్ బైరి నరేష్‌ను కలిసి సమాజంలో మూఢనమ్మకాల వలన జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు యువత కృషి చేయాలన్నారు. సమాజంలో మూఢవిశ్వాశాల నిర్మూళనకు దళిత, బహుజన మేధావులు కలిసి కట్టుగా ముందుకు రావాలని బైరి నరేష్ సూచించినట్లు ప్రసాద్ తెలిపారు. అందుకోసం తనవంతుగా తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కొమ్ము ప్రసాద్ అన్నారు.

## పిడుగుపాటుకు తల్లీ,కూతుళ్లకు గాయాలు



*తిరుమలాయపాలెం, అక్టోబర్ 19 (ప్రభాతవార్త) :*

పిడుగుపాటుకు తల్లీకూతుళ్లకు గాయాలైన సంఘటన ఖమ్మంజిల్లా, తిరుమలాయపాలెం మండలం, బచ్చోడుతండాలో చోటుచేసుకుంది. శనివవారం మధ్యాహ్నం మూడుగంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. చెట్టుపై పిడుగు పడటంతో అక్కడే పొలంలో పనిచేస్తున్న తల్లీ, కూతుళ్లు అపస్మారక స్థితిలోకి వెళ్లారు. గ్రామస్తులు వెంటనే 108కు సమాచారం అందజేసి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



*దమ్మపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలని ఐదు మండలాలకు చెందిన పలువురు పలు సమస్యలపై ప్రజాపాలన కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణకు అందజేశారు. పలువురు వ్యక్తిగత, అభివృద్ధి అంశాలకు సంబంధించి దరఖాస్తులు అందజేయగా కొన్నింటిపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే జారె మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

## రోడ్డు విస్తరణలో నష్టపోతున్న వారిని ఆదుకోవాలి



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*

నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణలో భాగంగా ఎన్నో ఏళ్ళుగా షాప్‌లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు, మెకానిక్‌లను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ విస్తరణలో రోడ్డుపక్కన గల షాప్‌లను తొలగిస్తున్న క్రమంలో ఎన్నో ఏళ్ళుగా వాటినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న పేదలకు ప్రభుత్వం అండగా నిలిచి షాప్‌లు కోల్పోయిన వారికి షాప్‌లు నిర్మించుకోవడానికి ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని కోరారు. అశ్వారావుపేటలో ఎన్నో ఏళ్ళుగా డ్రైనేజీ వ్యవస్థ బాగోలేదని గత ప్రభుత్వంలో నిధులు విడుదలైనా ఎన్నికల వల్ల పనులు జరగలేదని కొత్త ప్రభుత్వం చొరవతో పనులు పున:ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. కాగా రోడ్డు విస్తరణలో షాప్‌లు కోల్పోతున్న పేదలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ, వగ్గెల అర్జునరావు, చీపుర్ల సత్యవతి, సూర్య కుమారి, విజయ్‌కాంత్, జలాల్, బలరామ్, అబ్బాస్, జాకీర్, సైదా తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ స్కాలర్ షిప్‌ల వితరణ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాకలో తమ కంపెనీలో పనిచేస్తున్న సర్వీసు ప్రొవైడర్ ఉద్యోగుల పిల్లలకు ఏప్రిల్ 2023, 2024లో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో చూపిన ప్రతిభ ఆధారంగా స్కాలర్ షిప్‌ల అందజేశారు. ఈ కార్యక్రమానికి యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డివిఎం నాయుడు, సెక్రటరి ఏ.సాయిరాంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ డీవీఎం నాయకుడు నాయుడు మాట్లాడుతూ .. ఈ స్కాలర్ షిప్‌ల యొక్క విధి విధానాలను, ఎంపీక ప్రక్రియ గురించి వివరించారు. ఈ స్కాలర్ సిప్‌ల మూలధనానికి విరాళాల రూపంలో సహకరించిన దాతలైన మహిళా సమితి వారికి, ఉన్నత స్థానాలలో రిటైర్ అయిన మేనేజర్లకు, గుత్తేదారులకు కృతజ్ఞతలు తెలిపారు. మూల ధనం బ్యాంకుల్లో ఫిక్స్ చేయగా, త్రపి సంవత్సరం వచ్చే వడ్డీతో ఈ స్కాలర్ షిప్లను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ కే.జే.దాస్; శ్యాక్ కిరణ్, డేవిడ్, ఆలివర్, రంజిత్, చాంద్‌భాషా, చెంగల్‌రావు, మహిళా సమితి సెక్రటరి ఆల్కా, శ్రీలత, గిరిజ, గుత్తేదారులు పాకాల దుర్గాప్రసాద్, యూ.వీ.రావు, బసప్ప రమేష్, యోసోబు, రోటరాక్ట్ క్లబ్ సభ్యులు రామకృష్ణ, ఉమా మహేశ్వరి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ఘనంగా కొమరం బీమ్ వర్ధంతి



*దమ్మపేట,ఏజెన్సీ,అక్టోబర్,19,ప్రభాతవార్త ;*

ఆదివాసి పోరాట యోధుడు కొమరం బీమ్ 84 వ వర్ధంతి వేడుకలు ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆద్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిచారు.ఈ సందర్బంగా ఆదివాసి హక్కులకై చట్టాల రక్షణ కోసం కొమరం బీమ్ ఉద్యమ స్పూర్తిలో ఆదివాసిలందరు ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే తాటివెంకటేశ్వర్లు,వగ్గెల పూజా వారితోపాటు ఆదివాసి సంఘ రాష్ట్ర నాయకులు కొర్సా వెంకటేష్ దొర,బండారు సూర్యనారాయణ,కుంజా చినబాబు,పెనుబల్లి ప్రసాద్,అప్పిరెడ్డి వెంకన్న,తంబళ్ళ రవి,కారం నాగేంద్రబాబు,పూనెం నాగార్జున,పాయం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 50ఏళ్ళు దాటిన గీత కార్మికులకు పింఛను ఇవ్వాలి

### దమ్మపేట గీత కార్మిక సొసైటీ వినతి



*దమ్మపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*

50 ఏళ్ళు దాటిన గీత కార్మికులకు పింఛను సౌకర్యం కల్పించాలని దమ్మపేట సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు. శనివారం జిలా కేంద్రం కొత్తగూడెం సింగరేణి గెస్ట్‌హౌస్‌లో జిల్లాకి చెందిన పలు గీత కార్మిక సొసైటీ సహకార సంఘాల సభ్యులకు కాటమయ్య రక్ష కవచ్ కిట్‌లను ఎంపి రామసహాయం రఘురామరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, బిసి వెల్ఫేర్ జిల్లా అధికారిని ఇందిరల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దమ్మపేట సొసైటీ సభ్యులు వారికి వినతిపత్రం



అందజేసి మాట్లాడుతూ పింఛను సౌకర్యంతో పాటు మద్యంషాప్‌లలో 15శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, రాష్ట్ర కల్లుగీత కార్మిక సొసైటీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గీత వృత్తిలో ఉపాధి పొందాలంటే హైబ్రిడ్ తాటిచెట్లను ఈత, ఖర్జూరం మొదలు చెట్టను పెంచడానికి జీవో నెంబర్ 560ని అమలు చేసి సొసైటీలకు భూమి ఇవ్వాలని, తాటిచెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట గీత కార్మికులు యార్లగడ్డ సూరి, పానుగంటి లక్ష్మణ్‌గౌడ్, యార్లగడ్డ వెంకటాచలం, చిలుకబత్తుల ఏసుబాబు, బలగాని కీష్ణ, మిద్దే లక్ష్మణరావు, మిడతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యథేశ్చగా ఇసుక అక్రమ రవాణా

## మాఫియాకు కొందరు ప్రజా ప్రతినిధుల అండ ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు.



కారేపల్లి, అక్టోబర్ 19,, ప్రభాతవార్త :

సింగరేణి మండలం వివిధ ప్రాంతాలలో ఏలాంటి అనుమతులు లేకుండా యథేశ్చగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న నియంత్రించే అధికారులే కరువయ్యారు. మండల పరిధిలో ఏలాంటి అనుమతులు లేకుండా అనునిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఇసుక అక్రమంగా రవాణా జరుగుతున్నా పట్టించుకునే వారే లేరా...? అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం నుంచి ప్రతిరోజు జైతంతండా, గేట్ రేలకాయలపల్లి, తవిసిబోడు, చీమలపాడు, మాణిక్యారం, గాదెపాడు, ఎర్రబోడు, గాంధీనగర్, కొమ్ముగూడెం, ముత్యాలగూడెం గ్రామాల మీదుగా ప్రతిరోజు పదుల సంఖ్యలో తెల్లవారుఝామున లేదా, ఉదయం 10గంటల వరకు ట్రాక్టర్ల ఇసుక అక్రమ రవాణా జరుగుతూనే ఉంటుంది. ఇంత తతంగం నడుస్తున్నా కళ్ళముందే ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా అటు రెవిన్యూ అధికారులు కానీ, ఇటు పోలీసు శాఖ వారు కానీ పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదీగాక అధికారులకు ఎవరైనా ఫోన్ చేస్తే కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదని కొందరంటూన్నారు. వారికి నెలనెలా మామూళ్ళు ముట్ట చెబుతున్నామని సదరు ట్రాక్టర్ వారే చెప్పడం గమనార్హం. ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు లేకుండా, డ్రైవర్లకు లైసెన్స్ లేకుండా ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా మండల అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఇసుక మాఫియా రెచ్చిపోయి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ అందిన కాడికి దండుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. కొత్తపోడు విషయమై అటవీశాఖ అధికారులు రోజు అడవులలో పర్యవేక్షిస్తున్నామని చెబుతున్నా వారికి ఈ అక్రమ ఇసుక ట్రాక్టరఉ్ల కనబడడం లేదా..? లేక చూసినా చూడనట్టు ఉంటున్నారా..? అని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులతో పాటు కొందరు ప్రజాప్రతినిధులు సైతం ఇసుక మాఫియూకు కొమ్ము కాసఉ్తండడంతో వారి అక్రమ వ్యాపారం' "3ట్రాక్టర్లు, 6ఇసుక దిబ్బలు" అన్న చందంగా సజావుగా సాగుతుందని మండల ప్రజలు అనుకుంటున్నారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులైనా స్పందించచి ఈ ఇసుక అక్రమ రవాణాను అరికట్టవల్సిన అవసరం ఏంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## పంచాయతీ కార్యదర్శులు సమయపాలన అనుసరించాలి

కారేపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త :



సింగరేణి మండలంలో వివిధ గ్రామ పంచాయితీలలో విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శులు సమయపాలన ఎం రవిప్రసాద్ శనివారం పేర్కొన్నారు. కారేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.... కార్యదర్శులు విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని పంచాయితీలలో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేలా చూడాలని సూచించారు. పంచాయితీరాజ్ డైరెక్టర్ ఆదేశానుసారం ఎంచాయితీలలో మల్టీ వర్కర్స్ సిబ్బంది ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబానికి పంచాయితీ ద్వారా రూ. 5వేలు ఆర్ధిక సహాయం అందేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మండలంలోని 41గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న కార్యదర్శులందరూ సమయపాలన పాటించాలని ఎంపీవో ఎం రవీంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొందరు కార్యదర్శులు సమయపాలన పాటించడం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. అనంతరం పంచాయితీలలో పారిశుద్ధ్యం డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేటట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో పంచాయితీ కార్యదర్శులకు ప్రజలు సహకరించాలని కోరారు.

## బాధితునికి మైనార్టీ నేత గౌసుద్దీన్ చేయూత



కారేపల్లి,అక్టోబర్ 19, ప్రభాతవార్త :

సింగరేణి మండల కేంద్రంలోఎని యాదవ బజార్‌కు చెందిన రాబోత్ కుమార్ కొంతకాలంగా కిడ్నీ, మోకాళ్ళనోప్పులు వంటి వ్యాధులతో బాధపడుతున్నాడు. అతను నిరుపేద కావడంతో వైద్యం చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్నాడనే విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ శనివారం కుమార్ ఇంటికి వెళ్ళి పరామంర్శించి, ఆరోగ్య పరిస్దితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్య ఖర్యుల నిమిత్తం కుమార్‌కు రూ. 5వేలు ఆర్దిక సహాయం అందించారు. ఈ సందర్బంగా కుమార్ మాట్లాడుతూ.... సింగరేణి గ్రామ పంచియితీలో ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా తానున్నానంటూ ముందుకు వచ్చి బాధిత కుటుంబాలకు ఆపన్నహస్తం అందిస్తున్నారఅని, తన వైద్య ఖర్యులకు నగదు సాయం అందించిన గౌసుద్దీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిక రమేష్, ఖలీల్‌ఖాన్, సద్దాం హుస్సెన్, షేక్ ఫిరోజ్, పాలిక కోటయ్యా, లాలయ్యా, సత్యం, రోడో తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదకు కుట్టుమిషన్ అందజేత



వైరా, అక్టోబర్19,ప్రభాతవార్త:

వైరా మండల ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మండల మహాసభ సంయుక్తంగా వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలలో ఆర్యవైశ్య మండల మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్‌కుమార్ అధ్యక్షతన కొణతాలపల్లి సుబ్బారావు సహకారంతో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు చేతుల మీదుగా వైరాకి చెందిన నిరుపేద అయిన మిట్టపల్లి లక్ష్మికి కుట్టుమిషన్ అందించారు. కిడ్నీ ఆపరేషన్ చేయించుకున్న నిరుపేదకు కొత్తూర రమణ 25 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, సెక్రటరీ నూకల వాసు, కొణతాలపల్లి సుబ్బారావు, మిట్టపల్లి సత్యంబాబు, నూకల ప్రసాదరావు, మిట్టపల్లి నాగి, గజ్జల కృష్ణమూర్తి, దొడ్డా సుధాకర్, వజినేపల్లి చక్రవర్తి, మిట్టపల్లి వినోద్‌కుమార్, రాయపూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీల్‌చైర్ వితరణ

వైరా, అక్టోబర్19,ప్రభాతవార్త:




గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో గొల్లెనపాడుకి చెందిన దివ్యాంగురాలు కంచర్ల నాగేంద్రమ్మకు వీల్‌చైర్ 6వ వార్డు కౌన్సిలర్ లయన్ లగడపాటి లక్ష్మీరాజనయం ఆర్ధిక సహాయంతో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులను ఆదుకోవడంలో వైరా గ్రేట్ విజన్ క్లబ్ ముందు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకర్‌రావు, జెడ్‌సి వుంద్రు వరలక్ష్మి, గంగవరపు కిషన్, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే



వైరా, అక్టోబర్19,ప్రభాతవార్త:

వైరా రిజర్వాయర్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన 100% ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని ఎంపి రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రారంభించారు. ఎంపి రఘురాంరెడ్డి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లలను కొనుగోలు చేసి 100% రాయితీతో చేప పిల్లలను చెరువులు కుంటల్లో విడుదల చేస్తుందని అన్నారు. రిజర్వాయర్‌లో పోసిన చేప పిల్లలను వాటి ఎదుగుదలకు మత్స్యకారులు కృషి చేయాలని కోరారు. వైరా రిజర్వాయర్‌లో 14లక్షల చేప పిల్లలను విడుదల చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మత్స్యకారులు మత్స్య సంపదను పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మున్సిపాల్ చైర్మన్ జైపాల్, మత్స్య సొసైటీ చైర్మన్ రహీం, జిల్లా కన్వీనర్ మామిడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైస్ చైర్మన్ సీతారాములు, మున్సిపాల్ కమీషనర్ వేణు, సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఆర్థిక సాయం

వైరా, అక్టోబర్19,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైరా మండలం తాటిపూడికి చెందిన రామంజరపు రాధకు డీఎస్సీ కోచింగ్ నిమిత్తం వైరా లయన్స్‌క్లబ్ నుండి రూ.5వేలు జీఎస్టీ కోఆర్డినేటర్ శ్యామ్‌బాబు రూ.5వేలను లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ శనివారం ఎంఆర్‌కె టవర్స్ నందు అందించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ ఆర్థికంగా స్తోమత లేని నిరుపేదలను పై చదువుల నిమిత్తం ఆదుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, కోశాధికారి మరికంటి రాంగోపాల్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సభ్యులు ఏపూరి రాజారావు, చెరుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## క్రైస్తవ అవసరతలను ప్రభుత్వం గుర్తించాలి



పెనుబల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

క్రైస్తవ అవసరతలను ప్రభుత్వం గుర్తించి, క్రైస్తవ సమాజాన్ని ఆదుకోవాలని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ. పి. ఎనోష్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కోండ్రుపాడు గ్రామంలో శనివారం మిస్సా ప్రార్ధనా మందిరం నందు పాస్టర్ మేషక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సేవకుల సహవాస కూడికలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ ప్రజల సంక్షేమం కోసం క్రిస్టియన్ మైనార్టి ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడం సంతోషం అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలని కోరారు. ప్రభుత్వం వెంటనే మండలాలలో స్మశాన వాటికలు ఏర్పాటు చేసి, కమ్యూనిటీ హాల్స్, పాస్టర్లకు గౌరవ వేతన, మందిర నిర్మాణం కోసం సహాయం చేయాలని కోరారు. క్రైస్తవ సంక్షేమం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని కోరారు.

### మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక...

మండల అధ్యక్షులుగా బ్రదర్ కోట దేవదానం, ఉపాధ్యక్షులుగా తాళ్ళ విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా చాట్ల నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా మోటం జాన్‌పాల్, కోశాధికారిగా పద్దం ఐజాక్, గౌరవ అధ్యక్షులుగా కొత్తపల్లి మేషర్, దాసరి నతానీయేలు, కార్యవర్గ సభ్యులుగా దేగల జయరాజ్, దుంపల దానియల్ పాల్, గౌరవ సలహాదారులుగా ఎం. రాబర్ట్ విల్సన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి డేవిడ్ రాజు, బ్రదర్ తేళ్ళూరి సంజీవరావు, పిడి. దాసు, నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ కెనడి రాజు, జాన్ పరంజ్యోతి, సుందరరాజు, జీవన్‌కుమార్, పలువురు సేవకు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణి



కల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

తోపుడు బండి డైరెక్టర్ సాధిఖ్ అలీ ఆధ్వర్యంలో కల్లూరు బాలికోన్నత పాఠశాల విద్యార్థినీల పోటీ పరీక్షలకు అవసరమయ్యే మెటీరియల్, డైరీలు, మ్యాప్ పాయింటింగ్, డ్రాయింగ్ బుక్స్, టేబుల్ బుక్స్ తదితర మెటేరియల్స్‌ను శనివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధుల కొరకు ఎంతో ఖర్చు చేసి వారికి ఉపయోగపడే పలు రకాల పుస్తకాలను అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని, పేద విద్యార్ధులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో ఈ సహాయాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పొదిలి పద్మ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్ధుల తల్లిదండ్రులు తదితరులు సాధిఖ్ అలీకు ధన్యవాదాలు తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్ధిక సహాయం



కల్లూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త

కల్లూరు పట్టణం, అంబేద్కర్ నగర్‌లో అగ్ని ప్రమాద బాధితుడు ఉబ్బన జానయ్య కుటుంబానికి శనివారం ఆర్ధిక సహాయం అందేశారు. ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో జానయ్య ఇల్లు పూర్తిగా దగ్ధమై, కట్టుబట్టలతో మిగలడంతో కల్లూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు నివాసంలో రూ. 25 వేలు, దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



పెనుబల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మండల పరిధిలోని లంకాసాగర్ రైతు వేదిక నందు శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. లంకాసాగర్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఖమ్మం మమత జనరల్ అండ్ సూపర్ స్పెషాలిటి హాస్పటల్స్ వైద్యులచే ఈ శిబిరంలో హాజరైన వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరానికి హాజరైన వారిలో 26 మందికి శస్త్ర చికిత్సల కోసం సిఫారసు చేశారు. వారికి సోమవారం మమత సూపర్‌స్పెషాలిటి హాస్పటల్ నందు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సాయితేజ, డాక్టర్ మాధురి, డాక్టర్ దీపిక, వైద్యశాల సిబ్బంది, మాజీ సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, తేళ్ళ ఆనందరావు, గుంట్రు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్‌తో నష్టపోయిన బాధితుడికి ప్రభుత్వం నుండి ఆర్ధిక సహాయం



పెనుబల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ఆగస్టు నెలలో సంభవించిన వరదలతో తన కోళ్ళఫారంలో కోడి పిల్లలు మృతిచెంది ఆర్థికంగా నష్టపోయిన తూరపాటి అబ్బుస్వామి తాను నష్టపోయిన విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళగా మంజూరైన రూ. 10 వేల చెక్కును శనివారం బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిట్టపల్లి కిరణ్‌కుమార్, గోగినేని రమేష్, మేకతొటిన కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య రాజబాబు, భూక్య పుల్లయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్బుస్వామి ఎమ్మెల్యే మట్టా రాగమయికి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌లకు కృతజ్ఞతలు తెలిపాడు.

## పేదరికం, నిరుద్యోగ సమస్యలు పట్టించుకోని పాలకులు

పెనుబల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



దేశంలో పేదిరిక, నిరుద్యోగం, అధిక ధరలతో ప్రలు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి అన్నారు. శనివారం పెనుబల్లి సిపిఎం మండల మహాసభ గాయం తిరుపతిరావు అధ్యక్షతన లంకపల్లి పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో షేక్ మహ్మద్ నగర్‌లో జరిగింది పార్టీ పతాకాన్ని ు మామిళ్ళ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. కామ్రేడ్ ఏచూరి చలమాల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతి మాట్లాడుతూ జమిలి ఎన్నికల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. బిజేపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై అత్యాచారాలు, దాడులు జరిపిన వారిని మోడి ప్రభుత్వం సమర్ధిస్తోందన్నారు. ప్రజలపై పన్నుల భారం పెరిగి తీవ్ర ఆర్ధిక సంక్షోభంలో కొట్టు మిట్టాడుతున్నారన్నారు. అనేక దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం శుభపరిణామం అన్నారు. గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ బలోపేతం కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాదినేని రమేష్, జాజిరి శ్రీనివాస్, చలమాల విఠల్‌రావు, మోరంపూడి పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

### - పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది



తల్లాడ, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ఇటీవల డిఎస్సీ నియామకం ద్వారా ఉద్యోగంలో చేరిన నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు యలమతి వెంకటేశ్వర్లు (వై.వి.) కోరారు. తల్లాడ మండలంలో నూతనంగా ఉపాధ్యాయులుగా చేరిన 27 మంది ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లను అందజేసే కార్యక్రమాన్ని శనివారం మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో నూతన ఉపాధ్యాయులు చేరిన ప్రతి పాఠశాలను సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాయల నరసింహారావు, జిల్లా కౌన్సిలర్ ఏడుకొండలు, జిల్లా కార్యదర్శి నున్నా శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు ఉంగరాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అద్దంకి గోపాలకృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు శర్మ, కాటూరి భాస్కర్, కామిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కంభంపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టీయుసిఐలో ఐఎఫ్‌టియు విలీనం సభను జయప్రదం చేయండి

తల్లాడ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



అక్టోబర్ 20వ తేదీన హైద్రాబాద్‌లో జరిగే టీయుసిఐలో ఐఎఫ్టీయూ విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్టీయూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన తల్లాడలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడి ప్రభుత్వం కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. కార్మిక వర్గ ఐక్యతకు, సమిష్టి ఉద్యమానికి, దేశ వ్యాప్త సంఘ నిర్మాణానికి ఇఫ్టూ పరితపించిందని, నిర్దేశించిన లక్ష్యాలతో కొనసాగే దేశవ్యాపిత కార్మిక సంఘం అన్వేషించిందని ఆయన తెలిపారు. 14 రాష్ట్రాలలో సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేసిన టియుసిఐలో విలీనమై, కార్మికవర్గ పోరాటాలు నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి

తల్లాడ, అక్టోబర్ 19, ప్రభాతవార్త



సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన చెక్కులను తల్లాడ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి పంపిణీ చేశారు. దాదాపు మండలంలో 62 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయగా రఘుపతిరెడ్డితో పాటు మండల కాంగ్రెస్ నాయకులు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.2లక్షల రుణమాఫీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

*నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*
రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షలు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకుడు పొన్నం వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. శనివారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు మండల సిపిఎం పార్టీ కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్నా నేటికి రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాలలో జమ కాలేదని ఆయన అన్నారు. వానాకాలం సీజన్‌కు ప్రభుత్వం చెల్లించాల్సిన రైతుభరోసా డబ్బులతో పాటు రుణమాఫీ కూడా రైతులకురాకపోవడంతో వ్యవసాయ పెట్టుబడులకు డబ్బులు లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆయన చెప్పారు. రైతుల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం వెంటనే పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తగిన మద్దతు ధర చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన చెప్పారు. సిపిఎం పార్టీ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన మూటాపురం గ్రామం నందు జరిగే మండల సిపిఎం మహాసభకు వేలాదిగా సిపిఎం శ్రేణులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల కనకయ్య, బెల్లం లక్ష్మి, మందడపు మురళీకృష్ణ, డేగల వెంకటేశ్వరరావు, ఎరదేశి నర్సింహరావు, ఎడ్ల తిరుపతిరావు, రాసాల నవీన్, బలుసు ప్రమీల, పెద్దిరాజు నరసయ్య, గుగులోత్ వీరునాయక్, పొన్నం శివరాజు తదితరులు పాల్గొన్నారు.






**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## మాదిగ జేఏసీ సమ్మేళనం జయప్రదం చేయండి



*కూసుమంచి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త) :*
ఎస్సీ వర్గీకరణలో జిల్లాను యూనిట్‌గా తీసుకుని చేపట్టాలని మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొదారి ధీరజ్ అన్నారు. శనివారం కూసుమంచి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశం మాదిగ జేఏసీ జిల్లా ఇన్‌చార్జ్ మట్టె గురుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ధీరజ్ మాట్లాడుతూ పిడమర్తి రవి నాయకత్వంలో 12శాతం రిజర్వేషన్ సాధనే ధ్యేయంగా ఉద్యమిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా, నియోజకవర్గాల స్థాయి సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మట్టె గురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాను యూనిట్‌గా తీసుకుని వర్గీకరణ చేపట్టాలని సూచించారు. జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ అందరికీ ఆమోదయోగ్యం అన్నారు. అందుకోసం మాదిగ యువత ఉద్యమానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు మట్టె గురుమూర్తితో పాటు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాట్ల సత్యనారాయణ, ఆదిజాంబవ ఆర్గనైజేషన్ బాధ్యులు జిల్ల విజయ్‌కుమార్, మట్టె లింగయ్య, జిల్ల ఉపేందర్, బొబ్బిలి చింటూ, రవి, కనుకు మల్సూర్, జిల్ల మధు, దారమళ్ల నాగరాజు, బండ్ల నగేష్, గోపి గురవయ్య, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ దేవాలయం ధ్వంసం అమానుషం



*కామేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*
దేవాలయాలపై దాడులు, ధ్వంసాలకు పాల్పడుతున్న వారిని ప్రభుత్వం గుర్తించి కఠినంగా శిక్షించాలని గిరిజన మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, బీజేపీ రాష్ట్ర నాయకులు భట్టు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కుమ్మరిగూడలో ముత్యాలమ్మ దేవాలయంను దుండగులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపి రాష్ట్ర నేత ఈటెల రాజేందర్ సారథ్యంలో రాష్ట్ర రాజధానిలో శనివారం నిర్వహించిన నిరసన ర్యాలీలో గిరిజన మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, మేడ్చల్ రూరల్ జిల్లా ఇన్‌చార్జీ భట్టు నాగేశ్వరరావు పాల్గొన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలతో కలిసి భట్టు నాగేశ్వరరావు పాల్గొన్నారు . హిందూ దేవతల దేవాలయాల మీద జరుగుతున్న దాడుల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సతర్వమే స్పందించాలని కోరారు. ఎవరి మతాలను వారు గౌరవించుకోవాలని, ఒకరి మతాల పైన ఒకరు బురదజల్లే కార్యక్రమం చేయకూడదని ఇది మంచి పరిణామం కూడా కాదన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి..





*కూసుమంచి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త) :*
వరి కోతలు మొదలవుతున్న సందర్భంగా కొనుగోలు కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలని పాలేరు డివిజన్ ఏడీఏ సరిత అన్నారు. శనివవారం కూసుమంచి రైతు వేదికలో డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల ఏవోలు, ఏఈవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ వర్షాకాల పంట కోతలు మొదలవుతున్నాయని, రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏవోలు, ఏఈవోలు చర్యలు తీసుకుని పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో పాటించవలసిన నియమాలు పకడ్బందీగా పాటించాలని కోరారు. అదేవిధంగా పంట నమోదు, రైతుబీమా, ఆయిల్ ఫాం సాగు తదితర అంశాలపట్ల వ్యవసాయ విస్తరణ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఏవోలు, ఏఈవోలు, టెక్నికల్ ఏవో పాల్గొన్నారు.

## విద్యార్థులు ఎఫ్‌సెట్, నీట్ ర్యాంకులు సాధించాలి



*ముదిగొండ అక్టోబర్ 19, ప్రభాతవార్త :*
ప్రభుత్వ జూనియర్ కళాశాల ను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవిబాబు ఆకస్మికంగా సందర్శించారు. అన్ని తరగతి గదులలో విద్యార్థుల హాజరు గమనించి వారితో సంభాషించారు. సైన్స్ విద్యార్థులు తప్పనిసరిగా ఇంజనీరింగ్, మెడికల్ ఎంట్రెన్స్ రాసి మంచి ర్యాంక్ సాధించాలని కోరారు. ఆర్ట్స్ విద్యార్థులు ప్రముఖ జాతీయ యూనివర్సిటీలలో సీట్ సాధించి ఉన్నత స్థాయి చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రంథాలయాన్ని పరిశీలించి సైన్స్ విద్యార్థులందరికీ ఎఫ్‌సెట్, నీట్ పుస్తకాలను ఇవ్వాలని ఆదేశించారు. అందరూ విద్యార్థులు రోజు జికె పుస్తకాలు, న్యూస్ పేపర్ చదవాలని కూడా కోరారు. విద్యార్థులంతా యూనిఫాం డ్రెస్ ధరిస్తే మరింత క్రమశిక్షణగా మెలుగుతారని తెలిపారు. ఆ తర్వాత స్టాఫ్ మీటింగ్ లో అధ్యాపకులు విద్యార్థుల హాజరు శాతం పెంచి, మంచి రిజల్ట్స్ వచ్చేలా కృషి చేయాలని సూచించారు.

## జిల్లా సంక్షేమాధికారిణిని కలిసిన అడ్వకేట్ సతీష్

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*
జిల్లా సంక్షేమాధికారిణిగా జే.ఎం.స్వర్ణలత లేనినా నూతనంగా బాధ్యతలను చేపట్టారు. ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు భజన సతీష్‌కుమార్ శనివారం పుష్పగుచ్ఛం అందజేశారు. బూర్గంపహాడ్ మండలంలో పలు అంగన్‌వాడీల సమస్యలను ఆమె దృష్టికి తీసుకుని వచ్చారు. పౌష్టికాహారం ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో అందే విధంగా చర్యలను తీసుకోవాలని కోరారు.

# కేంద్రం ద్వారా వచ్చే అన్ని అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలి

### - అభివృద్ధి పనులపై అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి

*కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:*
కేంద్ర ప్రభుత్వం ద్వారా జిల్లాకు వచ్చే అన్ని అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని, అభివృద్ధి పనులపై అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని దిశ కమిటీ చైర్మన్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ కమిటీ) సమావేశం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులు, ఈ ఏడాది కాలంలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, ఏ మేరకు ప్రజలకు ఉపయోగపడుతుందనే విషయాలపై చర్చించారు. ఆదివాసి గిరిజన గ్రామాల్లోని గిరిజన కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షమ్ర పథకాలు అమలయ్యే విధంగా చూడాలని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే కాకుండా గిరిజన సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతీ ఏడాది కేంద్ర, రాష్ట్ర ప్రరభుత్వాలు కొత్త కొత్త పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు బడ్జెట్‌లో ఎక్కువ మొత్తం నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఎంత కష్టపడి పనిచేసినా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని అన్నారు. పేదరిక నిర్మూలన, అక్షరాస్యత, బాల్య వివాహాలు, బాలల హక్కులు, రోడ్ల సమస్యలు తదితర వాటిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, మాలోత్ రాందాస్ నాయక్, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.





# బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

**- జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి భానుమతి**

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**

సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాల పట్ల అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ బాలికా దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి భానుమతి అన్నారు. స్తానిక బాబూక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాలికల ప్రాథమిక హక్కులైన పౌష్టికాహారం, విద్య లాంటివి సరిగా అందేలా చూడాలని అన్నారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణిస్తారని, కాలం చాలా విలువైందని, విద్యార్థినులు పట్టుదల, సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తంరావు, నిరంజన్‌రావు, నాగస్రవంతి, జ్యోతి, హెచ్‌ఎం నీరజ, ఉపాధ్యాయులు దస్తగిరి, సునందిని, చందర్‌రావు, సౌందర్య, బీమా, పీడీ స్టెల్లా పాల్గొన్నారు.

## బాలికలపై ఆగని అత్యాచారాలు

**- ఆవేదన వ్యక్తం చేసిన జిల్లా జడ్జి**

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 19 - ప్రభాతవార్త:**

బాలికలపై అత్యాచారాల నిరోధక చట్టం పోక్సో కింద అనేక మంది నింధితులకు న్యాయస్థానాలు కఠిన శిక్షలు విధిస్తున్నప్పటికీ, బాలికలపై అత్యాచారాలు ఆగడం లేదని, పోక్సో చట్టం నిరోధించలేక పోతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నాడు ఆలిండియా లాయర్స్ యూనియన్, బార్ అసోసియేషన్ నిర్వహించిన న్యాయవాద వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. నూతన మేజర్ చట్టాల అమలులో సందేహాలు తలెత్తుతున్నాయని, ఆవి పరిష్కారం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆలిండియా లాయర్స్ యూనియన్,



జిల్లా అధ్యక్షుడు ఎంవీ ప్రసాద్‌రావు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో రాష్ట్ర అధ్యక్షుడు, బార్ కౌన్సిల్ మెంబర్ కొల్లి సత్యనారాయణ, కొత్తగూడెం బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణలు ప్రసంగించారు. ఐలూ జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ మక్కడ్ స్వాగతం పలికారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది సీవీఎల్ఎన్ మూర్తి, వావిలాల ఆశయలు చట్ట పరమైన హక్కులపై వివరించారు. ఈ కార్యక్రమంలో శివరాంప్రసాద్; కిషన్‌రావు, కిలారు పురుషోత్తంరావు, అన్నపూర్ణ, సుడిగాలి వెంకట నర్సయ్య, బండారు అరుణ్‌చంద్, మేదరమెట్ల శ్రీనివాసరావు, ఉడతనేని శ్రీనివాసరావు, చైతన్య, పాయం రవివర్మ, రావిలాల రామారావు, అరికాల రవికుమార్, దూదిపాల రవికుమార్, తెల్లబోయిన రమేష్, ఉప్పు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## కమనీయం .. రమణీయం రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# గీత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**కల్లు గీత కార్మికుల ప్రమాదాల నివారణకే రక్షణ కిట్లు**

**రక్షక కవచాలు పంపిణీ కార్యక్రమంలో ఎంపి, ఎమ్మెల్యేలు**

**సత్తుపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెడుతున్నారని దీనిలో భాగంగా తాటి చెట్లు ఎక్కే గీత కార్మికులు ప్రమాదాలకు గురి కాకుండా ఉండేందుకు ఒకొక్కరికి రూ. 13 వేల రూపాయల విలువైన కాటమయ్య రక్షక కవచాలు ఉచితంగా అందించడం జరిగిందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో తాటి చెట్లు ఎక్కే కల్లు గీత కార్మికులైన 100 మందికి కాటమయ్య రక్షక కవచాల కిట్లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎంపి ఆర్. రఘు రామిరెడ్డి, ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌ల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంల ఎంపి మాట్లాడుతూ గీత కార్మికులు పాత పద్దతిలోనే తాటి చెట్లు ఎక్కుతున్నారని, ఈ పద్దతి వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూర దృష్టితో ఆలోచించి పర్వతాలు ఎక్కే నిపుపుణుల సలహాలు, సూచనల మేరకు ఈ కాటమయ్య రక్షణ కవచాల వల్ల ప్రమాదాలు నివారించవచ్చని ఈ కిట్లు మంజూరు చేశారని ఆయన అన్నారు. పూర్వం నుండి గ్రామాల్లో కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు ప్రత్యేక దృష్టితో ఎంతో విలువైన ఈ కిట్లు మంజూరు చేశారని, గీత కార్మికులందరూ వీటిని సధ్వినియోగం చేసుకోవాలని ఎంపి రఘురామిరెడ్డి కోరారు. ప్రమాదాలు జరిగినవారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పింఛను సౌకర్యం కల్పించాలని, చెట్ల వద్దకు వెళ్లడానికి సైకిల్ సౌకర్యం కల్పించాలని ఎంపి దృష్టికి గీత కార్మికులు తీసుకెళ్లగా తప్పకుండా పరిశీలించి న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గౌడ సంఘం కార్మికులుగానీ, మిగతా ఎవరికైనా అవసరాలు ఉంటే ఖమ్మంలోని నా క్యాంపు కార్యాలయంకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అణతికాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో కాకుండా హామీలు ఇవ్వని పథకాలు కూడా దశలవారిగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ అన్నారు. కల్లు గీత కార్మికులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి చెట్లు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా కాటమయ్య రక్షక కవచాల కిట్లను ఒకొక్కటికి రూ. 13వేలు ఖర్చు చేసి ఉచితంగా కార్మికులకు అందించిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే డా. రాఘమయి అన్నారు. నియోజకవర్గంలో నీట్ ద్వారా మెడిసిన్ సీట్లు సాధించిన 21 మంది యువతీ, యువకులకు ఒకొక్కరికీ రూ. 5వేలు చొప్పున ఆశా స్వచ్ఛంధ సంస్థ ద్వారా ఆర్ధిక సాయం అందజేయడం జరుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. గీత కార్మికులకు రక్షక కవచాలు పార్టీలకు అతీయుతంగా అందరికీ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి జ్యోతి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నాగేందర్ రెడ్డి, జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ అధికారి వేణుగోపాల్ రెడ్డి, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, పట్టణ సీఐ టి. కిరణ్, ఎక్సైజ్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, సత్తుపల్లి, కల్లూరు ఏఎంసి ఛైర్మన్‌లు దోమ ఆనంద్, భాగం నీరజ చౌదరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శవ వేణు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, బి. సుబ్బారెడ్డి, అధికారులు, అనధికారులు, ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

## పోలీసులు తప్పుడు ప్రచారాన్ని ఖండించండి

**-దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత**

**చర్ల, ప్రభాతవార్త :**

మావోయిస్టు మహిళ అగ్రనేత సుజాతను అదుపులోకి తీసుకున్నామంటూ పాలకవర్గాలు చేస్తున్న బూటకపు ప్రచారాన్ని ఖండించాలని బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం, పోలీసులు చేస్తున్న సామూహిత హత్యలను, అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడాలని, ఛత్తీస్‌ఘడ్ దండకారణ్య దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత శనివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒక్కటై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నాయకత్వంలో 11 రాష్ట్రాల ముఖ్యమంత్రులు పోలీసు ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి రెండేళ్లలో మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రకటించారని అన్నారు. ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటున్న వారిపై పలు రకాల ఒత్తిళ్ళు తెస్తున్నారని అన్నారు. పార్టీపై అబద్ధాలు, దుష్ప్రచారం చేస్తూ ప్రజలపై మానసిక దాడులు ఆందోళనలను సృష్టించడానికి కామ్రేడ్ సుజాత అరెస్టు అయినట్లు బూటకపు ప్రచారం చేస్తున్నారని ప్రజలు భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని సుజాత అరెస్టు ప్రభుత్వాలు పన్నిన కుట్రలో భాగమన్నారు. పార్టీపై ప్రభుత్వాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలన్నారు. తెలంగాణలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపీ ప్రభుత్వంతో కుమ్మక్కై కార్పొరేట్‌ల ప్రయోజనం కోసం కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. ఛత్తీస్‌ఘడ్‌లో బీజేపీ కార్పొరేట్ల కోసమే పనిచేస్తూ ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి పార్టీ నిర్మూలనకు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి నిరోధక పథకానికి తెలంగాణ ప్రభుత్వం దామరగుండంలో బీఎల్‌ఎఫ్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిందని, దీని ద్వారా అడవులు, జంతువులు నాశనం అయ్యి జీవవైవిధ్యం ఏర్పడిందని 20 గ్రామాల్లో నివసించే 60 వేల మంది ప్రజలు నిర్వాసితులు అవుతున్నారని అన్నారు.

ఛత్తీస్‌ఘడ్‌లో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ నడిపిస్తూ ఆదివాసీల కోసం పోరాడిన నాయకులు సూరజ్ టెకమ్, పట్టం సునీత, గజేంద్ర, సురేష్ లాంటి ఎందరో ప్రశ్నించే గొంతుకులను నొక్కుతుందని అన్నారు. దేశ ప్రజలు ప్రభుత్వ కార్పొరేటీకరణకు, సైనికీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని, ప్రజలు న్యాయమైన వీరోచిత పోరాటాలతో ఫాసిస్టు కగార్ నడిపిన ఎంతటి విధ్వంసాలకు పూనుకున్నా వెనక్కి తగ్గేదే లేదని ఫాసిస్టులకు ఎవరికైనా హిట్లర్ గతే పడుతుందని, ప్రజలే అంతిమంగా విజయం సాధిస్తారని, చరిత్ర మరోసారి రుజువు చేసి తీరుతుందని, దక్షిణ సబ్‌జోనల్ బ్యూరో సమత పేరిట పత్రికలకు విడుదల అయిన లేఖలో పేర్కొన్నారు.